TG/TEL/25/A3731

# నిజం
దృష్టి తెలుగు న్యూస్

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-104 | పేజీలు:-4 | సోమవారం 23- 03 - 2026 | వెల: 2-00

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

WANTED
రిపోర్టర్లు కావలెను

నిజం – దృష్టి తెలుగు న్యూస్ –

దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సెల్: 9247842354




## ఏపీకి వర్ష సూచన.. దక్షిణ కోస్తాలో వడగళ్ల వాన హెచ్చరిక!

- పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది
- వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి
- దక్షిణ కోస్తాలో అక్కడక్కడా వడగళ్ల వాన పడే సూచనలు ఉన్నాయి
- ఉత్తర కోస్తాంధ్ర, యానాంలోనూ చాలాచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడతాయి

# 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీ నెరవేరుస్తాం

## మన సంస్కృతికి విదేశాల్లో తెలుగువారే బ్రాండ్ అంబాసిడర్లు


- ★ ఏపీపీఎస్సీ ద్వారా 10,060 ఉద్యోగాలు భర్తీచేసేందుకు ఈసారి జాబ్ క్యాలెండర్ విడుదల
- ★ మే 15 నుంచి అక్టోబరు వరకు వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలు భర్తీచేస్తాం
- ★ 2047 నాటికి తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలిపేలా సంకల్పం తీసుకుని ముందడుగు వేద్దాం
- ★ 38 మందికి కళారత్న, 112 మందికి ఉగాది పురస్కారాల ప్రదానం



అమరావతి: ఏటా ఉగాది రోజున జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఏపీపీఎస్సీ ద్వారా 10,060 ఉద్యోగాలు భర్తీచేసేందుకు ఈసారి జాబ్ క్యాలెండర్ విడుదల చేసినట్లు ఆయన ప్రకటించారు. మే 15 నుంచి అక్టోబరు వరకు వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలు భర్తీచేస్తామని వివరించారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన మిగతా..2లో

# గ్యాస్ ధరలపై భారీ ఎఫెక్ట్..

- ఘర్షణలు ఇలాగే కొనసాగితే చమురు 180 డాలర్లకు: సౌదీ
- ఫిబ్రవరి 28న ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా మధ్య యుద్ధం
- యుద్ధానికి ముందు బ్రెంట్ క్రూడ్ ఒక బ్యారెల్‌కు 70 డాలర్లుగా ఉంది
- ఇరాన్ ఇక యురేనియం శుద్ధి చేయలేదు: నెతన్యాహు




ఢిల్లీ: పశ్చిమాసియా ఘర్షణల్లో ఇంధన క్షేత్రాలు టార్గెట్ అవుతున్నాయి. హర్మూజ్ జలసంధి లో అంతరాయాలతో ఇప్పటికే నెలకొన్న చమురు భయాలకు ఈ దాడులు ఆజ్యం పోస్తున్నాయి. జలసంధిలో నౌకల రాకపోకలను మిగతా..2లో

## కువైట్‌లోని కీలక రిఫైనరీపై ఇరాన్ డ్రోన్ దాడి

గల్ఫ్ దేశాల్లోని కీలక చమురు సదుపాయాలపై ఇరాన్ దాడులు ఉధృతం




- ఖతార్‌లోని రస్ లఫాన్ గ్యాస్ క్షేత్రం, సౌదీ అరేబియాలోని అరామ్‌కో చమురుక్షేత్రంపై ఇరాన్ దాడులు
- ఈ రిఫైనరీ నిత్యం 7,30,000 బ్యారెళ్ల చమురును శుద్ధి

# ఆరు గ్యారెంటీలకు రూ.50,713 కోట్లు..

## తెలంగాణ బడ్జెట్ పార్ట్ - 3

- ఆరు గ్యారెంటీలకు రూ. 50,713 కోట్లు
- సంక్షేమం, అభివృద్ధికి రూ. 1,45,592 కోట్లు
- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల కవరేజ్
- జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు
- 2026-27 ఏడాది పాలిటెక్నిక్ కాలేజీల్లో కొత్తగా 15 కోర్సులు
- చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీకి రూ. 400 కోట్లు



హైదరాబాద్: 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర బడ్జెట్ ను తెలంగాణ డిప్యూటీ స్పీకర్, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రూ 3,24,234 కోట్లతో బడ్జెట్ ను ఆయన ప్రవేశపెట్టారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం మిగతా..2లో




## శాంతిభద్రతలకు భారీగా బడ్జెట్ కేటాయింపు..

- అంబేద్కర్ అడుగుజాడల్లోనే తమ ప్రభుత్వం పాలన సాగిస్తోంది
- వెనుకబడిన, పేద వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, వారికి అన్ని విధాలా అండగా ఉంటాం
- శాంతి భద్రతలకు - రూ.11,907 కోట్లు
- రోడ్లు భవనాల శాఖకు - రూ.6,416 కోట్లు
- రీజనల్ రింగ్ రోడ్డుకు - రూ1,525 కోట్లు
- హ్యామ్ రోడ్లకు - రూ.3,053 కోట్లు
- గోదావరి పుష్కరాలకు - రూ.500 కోట్లు

## ఇది నిరుద్యోగులను వంచించడమే.. చంద్రబాబుది పచ్చి మోసం




- ఏపీ జాబ్ క్యాలెండర్‌పై షర్మిల ఫైర్
- "కొండంత రాగం తీసి కూసంత పాట పాడినట్లు" కూటమి ప్రభుత్వ తీరు ఉంది
- ప్రభుత్వం ప్రకటించిన పోస్టుల సంఖ్య "ఖాళీలు బారెడు.. నోటిఫికేషన్లు చారెడు" అన్నట్లుగా ఉంది
- రెండేళ్లుగా నిరుద్యోగులను ఊరించి చివరకు ఉసూరుమనిపించారని ఆగ్రహం వ్యక్తం

అమరావతి: ఉగాది పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మిగతా..2లో

## శంషాబాద్ విమానాశ్రయానికి అంతర్జాతీయ పురస్కారం

- విమానాశ్రయానికి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించడం ఇది ఐదోసారి కావడం విశేషం
- లండన్‌లో జరిగిన ప్యాసింజర్ టెర్మినల్ ఎక్స్‌పో 2026 కార్యక్రమంలో ఈ అవార్డును అధికారికంగా ప్రకటన
- భారత్, దక్షిణాసియాలో 'రెండో ఉత్తమ ప్రాంతీయ విమానాశ్రయం'గా, 'మూడో ఉత్తమ విమానాశ్రయం'గా నిలిచింది.




హైదరాబాద్: హైదరాబాద్‌లోని శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆర్‌జీఐఏ) మరోసారి అంతర్జాతీయ స్థాయిలో తన ప్రత్యేకతను చాటుకుంది. ప్రఖ్యాత స్కైట్రాక్స్ సంస్థ నుంచి 'బెస్ట్ ఎయిర్‌పోర్ట్ స్టాఫ్ ఇన్ ఇండియా & సౌత్ ఏషియా 2026' (భారత్, దక్షిణాసియాలో ఉత్తమ విమానాశ్రయ సిబ్బంది) మిగతా..2లో

## అమెరికాకు షాక్?.. ఇరాన్ దాడిలో దెబ్బతిన్న ఎఫ్-35 జెట్.. తీవ్ర ఉద్రిక్తత




- పశ్చిమాసియా యుద్ధ క్షేత్రంలో ఉద్రిక్తతలు ఒక్కసారిగా తీవ్రస్థాయికి
- ఇరాన్ దళాలు జరిపిన కాల్పుల్లోనే విమానం దెబ్బతిన్నట్లు అనుమానాలు
- యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు 10 రీపర్ డ్రోన్లతో సహా 16 అమెరికా విమానాలు

## చట్టాన్ని పక్కనపెట్టారా?.. అమెరికా బంగారు నాణెంపై ట్రంప్ చిత్రం!




- దేశ 250వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విడుదల చేయనున్న 24 క్యారెట్ల బంగారు నాణెంపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముఖచిత్రం

# కూటమి ప్రభుత్వం రాష్ట్ర యువతకు తీపి కబురు

- నిర్దేశిత సమయంలోనే ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని స్పష్టం
- ఉగాది నాడు మా కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది: పవన్ కల్యాణ్
- రాష్ట్రంలో 10,060 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్‌ను విడుదల
- ఈ ఏడాది విడుదల చేసే నోటిఫికేషన్ల ద్వారా గ్రూప్ 1, గ్రూప్ 2, ఇంజనీరింగ్, టీచింగ్, యూనిఫాం సర్వీసెస్ వంటి పలు విభాగాల్లో పోస్టులను భర్తీ



అమరావతి: ఉగాది పర్వదినాన తమ కూటమి ప్రభుత్వం రాష్ట్ర యువతకు తీపి కబురు చెప్పిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. రాష్ట్రంలో 10,060 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసినట్లు ఆయన మిగతా..2లో

## రూ. 3,24,234 కోట్లతో తెలంగాణ 2026-27 వార్షిక బడ్జెట్...

రెవెన్యూ వ్యయం - రూ.2,34,406 కోట్లు



- మూలధన వ్యయం - రూ.47,267 కోట్లు
- ద్రవ్యలోటు - రూ.58,458 కోట్లు
- తలసరి ఆదాయం రూ.4,18,931 కోట్లు
- రైతు సంక్షేమం - రూ.23,179 కోట్లు
- ఎస్సీ సంక్షేమం - రూ.11,784 కోట్లు

హైదరాబాద్: 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర వార్షిక బడ్జెట్ ను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క మిగతా..2లో

TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్
సోమవారం 23- 03 - 2026

# కువైట్‌లోని కీలక రిఫైనరీపై ఇరాన్ డ్రోన్ దాడి

ఢిల్లీ: గల్ఫ్ దేశాల్లోని కీలక చమురు సదుపాయాలపై ఇరాన్ దాడులు ఉద్ధృతం చేసింది. కువైట్‌లో కీలకమైన మినా అల్ అహ్మదీ చమురు శుద్ధి కర్మాగారంపై డ్రోన్ దాడికి పాల్పడింది. ఇటీవల ఖతార్‌లోని రస్ లఫాన్ గ్యాస్ క్షేత్రం, సౌదీ అరేబియాలోని అరామ్‌కో చమురుక్షేత్రంపై ఇరాన్ దాడులు చేసింది. రంజాన్ పండుగ తరుణంలో ఈ దాడి జరిగింది. పశ్చిమాసియాలోని అతిపెద్ద ఆయిల్ రిఫైనరీలలో ఈ మినా అల్ అహ్మదీ కూడా ఒకటి. డ్రోన్ దాడి నేపథ్యంలో రిఫైనరీలో భారీగా మంటలు చెలరేగాయి. అధికారులు వాటిని అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ దాడి నేపథ్యంలో ఎవరైనా గాయపడ్డారా, ఆస్తి నష్టం ఎంత అనే వివరాలు తెలియాల్సి ఉంది. ఈ రిఫైనరీ నిత్యం 7,30,000 బ్యారెళ్ల చమురును శుద్ధి చేస్తుంది. మరోవైపు, దుబాయ్ నగరం పైకి ఇరాన్ భారీ స్థాయిలో డ్రోన్లు ప్రయోగించింది. దుబాయ్ వైమానిక రక్షణ వ్యవస్థలు వాటిని అడ్డుకున్నాయి. ఈ క్రమంలో భారీ పేలుళ్లు వినిపించాయి. తమపై దూసుకొచ్చిన ఒక క్షిపణిని అడ్డుకున్నట్లు బహ్రెయిన్ తెలిపింది. క్షిపణి శకలాలు పడటంతో ఓ గోడౌన్‌లో మంటలు చెలరేగాయి.

## అమెరికాకు షాక్?.. ఇరాన్ దాడిలో
# దెబ్బతిన్న ఎఫ్-35 జెట్.. తీవ్ర ఉద్రిక్తత

ఢిల్లీ: పశ్చిమాసియా యుద్ధ క్షేత్రంలో ఉద్రిక్తతలు ఒక్కసారిగా తీవ్రస్థాయికి చేరాయి. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన యుద్ధ విమానంగా పేరుగాంచిన అమెరికా 'ఎఫ్-35 లైట్నింగ్ II' ఒకటి ప్రమాదం నుంచి త్రుటిలో తప్పించుకుంది. ఇరాన్‌పై సైనిక ఆపరేషన్ ముగించుకుని తిరిగొస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఇరాన్ దళాలు జరిపిన కాల్పుల్లోనే విమానం దెబ్బతిన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో పైలట్ ఆ విమానాన్ని పశ్చిమాసియాలోని అమెరికా సైనిక స్థావరంలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ఒకవేళ ఇది ఇరాన్ పనే అని తేలితే, ఫిబ్రవరిలో యుద్ధం మొదలైన తర్వాత అమెరికా యుద్ధ విమానాన్ని ఇరాన్ నేరుగా లక్ష్యం చేసుకోవడం ఇదే మొదటిసారి అవుతుంది. దాదాపు 100 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 800 కోట్లకు పైగా) విలువైన ఈ విమానం సురక్షితంగా ల్యాండ్ అయిందని, పైలట్ క్షేమంగా ఉన్నారని అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రతినిధి కెప్టెన్ టిమ్ హాకిన్స్ సీఎన్ఎన్‌కు తెలిపారు. ఘటనపై విచారణ ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం.. ఈ యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు 10 రీపర్ డ్రోన్లతో సహా 16 అమెరికా విమానాలు ధ్వంసమయ్యాయి. మరోవైపు, అమెరికా ఈ ఘటనపై తీవ్రంగా స్పందించింది. పెంటగాన్‌లో మాట్లాడిన అమెరికా రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సెత్.. "ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ" విజయవంతంగా సాగుతోందని, యుద్ధంలో గెలుస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. అంతేకాకుండా, ఇరాన్ మునుపెన్నడూ చూడని రీతిలో అతిపెద్ద వైమానిక దాడిని ఎదుర్కోబోతోందని ఆయన హెచ్చరించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఇరాన్ తన ఎస్-400, 'బావర్-373' గగనతల రక్షణ వ్యవస్థలను యుద్ధ ప్రాతిపదికన మోహరించింది. అమెరికా విమానాన్ని తామే దెబ్బతీశామంటూ ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ సోషల్ మీడియాలో సంబరాలు చేసుకుంటోంది.

## చట్టాన్ని పక్కనపెట్టారా?..
# అమెరికా బంగారు నాణెంపై ట్రంప్ చిత్రం!

ఢిల్లీ: అమెరికా చరిత్రలో ఒక అపూర్వ నిర్ణయానికి రంగం సిద్ధమైంది. దేశ 250వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విడుదల చేయనున్న 24 క్యారెట్ల బంగారు నాణెంపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముఖచిత్రాన్ని ముద్రించనున్నారు. ఈ నాణెం తుది నమూనాకు ఫెడరల్ ఆర్ట్స్ కమిషన్ ఏకగ్రీవంగా ఆమోదముద్ర వేసింది. ఈ కమిషన్‌లో ట్రంప్ ఎంపిక చేసిన మాగా (మేగా) మద్దతుదారులే ఉండటం గమనార్హం. ఈ సందర్భంగా యూఎస్ ట్రెజరర్ బ్రాండన్ బీచ్ మాట్లాడుతూ.. "దేశ 250వ వార్షికోత్సవం సమీపిస్తున్న వేళ, మన ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఈ నాణేలను రూపొందిస్తున్నాం. దీనిపై ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముఖచిత్రం కంటే సరైనది మరొకటి ఉండదు" అని పేర్కొన్నారు. త్వరలోనే ఈ "ట్రంప్ నాణేల" ఉత్పత్తిని యూఎస్ మింట్ ప్రారంభించనుంది. అయితే, ఈ చర్య నిబంధనలను, సంప్రదాయాలను పక్కనపెట్టడానికి ట్రంప్ వర్గం చేసిన మరో ప్రయత్నమని అసోసియేటెడ్ ప్రెస్ తన కథనంలో పేర్కొంది. అమెరికా ఫెడరల్ చట్టం ప్రకారం, అధికారంలో ఉన్న లేదా జీవించి ఉన్న ఏ అధ్యక్షుడి చిత్రాన్ని కరెన్సీపై ముద్రించకూడదు. అయినప్పటికీ, ట్రెజరీ సెక్రటరీకి ప్రత్యేక బంగారు నాణేలను జారీ చేసే అధికారం ఉందని యూఎస్ మింట్ తెలిపింది. ఈ డిజైన్‌ను పలు నమూనాల నుంచి స్వయంగా ట్రంప్ ఎంపిక చేసినట్లు అధికారులు ధ్రువీకరించారు. ఈ నాణెం ముందు భాగంలో సూట్, టై ధరించి కఠినమైన ముఖ కవళికలతో ఉన్న ట్రంప్ చిత్రం ఉంటుంది. నాణెంపై "లిబర్టీ", "ఇన్ గాడ్ వి ట్రస్ట్" అనే అక్షరాలతో పాటు 1776-2026 సంవత్సరాలను ముద్రించారు. వెనుకవైపున అమెరికా జాతీయ పక్షి బాల్డ్ ఈగిల్ ఉంటుంది. నాణెం పరిమాణం ఇంకా ఖరారు కానప్పటికీ, ట్రంప్ పెద్ద వస్తువులను ఇష్టపడతారన్న ఉద్దేశంతో, సాధ్యమైనంత పెద్ద పరిమాణంలో దీనిని రూపొందించాలని కొందరు కమిషనర్లు సూచించారు. ఈ నాణేలను చాలా పరిమిత సంఖ్యలో ఉత్పత్తి చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

## ఏపీకి వర్ష సూచన..
# దక్షిణ కోస్తాలో వడగళ్ల వాన హెచ్చరిక!

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఏపీ తీరం, దాని పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, దీని ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపింది. ముఖ్యంగా (మార్చి 20) దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లోని పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దక్షిణ కోస్తాలో అక్కడక్కడా వడగళ్ల వాన పడే సూచనలు ఉన్నాయని పేర్కొంది. ఈ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని, కొన్ని సమయాల్లో గాలి వేగం గంటకు 60 కిలోమీటర్లకు చేరవచ్చని అప్రమత్తం చేసింది. ఇక ఉత్తర కోస్తాంధ్ర, యానాంలోనూ చాలాచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడతాయని తెలిపింది. ఈ ప్రాంతంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వివరించింది. ఉపరితల ఆవర్తనంతో పాటు గల్ఫ్ ఆఫ్ మన్నార్ నుంచి తమిళనాడు మీదుగా కర్ణాటక వరకు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో మరో ద్రోణి విస్తరించి ఉండటం కూడా ఈ వర్షాలకు కారణంగా అధికారులు పేర్కొన్నారు. రాబోయే రెండు, మూడు రోజుల పాటు రాష్ట్రంలో ఇదే తరహా వాతావరణం కొనసాగుతుందని, ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉష్ణోగ్రతల్లో మొదటి మూడు రోజులు పెద్దగా మార్పులు ఉండవని, ఆ తర్వాత స్వల్పంగా పెరిగే అవకాశం ఉందని తెలిపారు.

# శాంతిభద్రతలకు భారీగా బడ్జెట్ కేటాయింపు..

హైదరాబాద్: 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 3,24,234 కోట్లతో రాష్ట్ర వార్షిక బడ్జెట్ ను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. అటు శాసనమండలిలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మల్లు భట్టి మాట్లాడుతూ... అంబేద్కర్ అడుగుజాడల్లోనే తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందని తెలిపారు. వెనుకబడిన, పేద వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, వారికి అన్ని విధాలా అండగా ఉంటామని చెప్పారు. పారిశ్రామిక శిక్షణ పొందుతున్న యువతను ప్రోత్సహించేందుకు... ఐటీఐ, ఏటీసీల్లో చదివే ప్రతి విద్యార్థికి నెలకు రూ. 2 వేల చొప్పున స్కాలర్‌షిప్ అందిస్తామని తెలిపారు. ఇకపై ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరిస్తున్నట్టు వెల్లడించారు.

బడ్జెట్ వివరాలు:

శాంతి భద్రతలకు - రూ.11,907 కోట్లు, రోడ్లు భవనాల శాఖకు - రూ.6,416 కోట్లు, రీజనల్ రింగ్ రోడ్డుకు - రూ1,525 కోట్లు, హ్యామ్ రోడ్లకు - రూ.3,053 కోట్లు, గోదావరి పుష్కరాలకు - రూ.500 కోట్లు, పంచాయతీరాజ్ రోడ్లకు - రూ.2,062 కోట్లు, మూసి రివర్ ఫ్రంట్‌కు - రూ.1,500 కోట్లు, గృహ జ్యోతి (200 యూనిట్లు ఉచిత విద్యుత్)కి - రూ.2,080 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లకు - రూ.5,500 కోట్లు, మహాలక్ష్మికి - రూ.4,305 కోట్లు, పర్యాటక శాఖకు - రూ.1,224 కోట్లు, రైతు భరోసాకు - రూ.18,000 కోట్లు, చేయూతకు - రూ.14,861 కోట్లు, పవర్ సబ్సిడీకి - రూ.14,000 కోట్లు, బియ్యం సబ్సిడీకి - రూ.3,000 కోట్లు, సన్న వడ్ల బోనస్‌కు - రూ.3,500 కోట్లు, పంటల బీమా పథకానికి - రూ.1,886 కోట్లు, కల్యాణలక్ష్మి / షాది ముబారక్ కు - రూ.3,683 కోట్లు, విద్యార్థుల డైట్ ఛార్జీలకు - రూ.2,170 కోట్లు, రాజీవ్ యువ వికాసానికి - రూ.5,800 కోట్లు, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్‌కి - రూ.5,000 కోట్లు, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి - రూ.4,000 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీకి - రూ.1,143 కోట్లు, రాజీవ్ యువ వికాసానికి - రూ.5,800 కోట్లు, మహాలక్ష్మి పథకం కింద గ్యాస్ సబ్సిడీకి - రూ.723 కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు - రూ.600 కోట్లు, స్కాలర్‌షిప్‌లకు - రూ.4,343 కోట్లు, తప్పనిసరి కార్యాలయ ఖర్చులకు - రూ.2,323 కోట్లు, ఎస్సీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు - రూ.1,500 కోట్లు, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్‌కి - రూ.5,000 కోట్లు, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాకు పథకానికి - రూ.4,000 కోట్లు, ఉస్మానియా యూనివర్సిటీకి - రూ.1000 కోట్లు.

## శంషాబాద్ విమానాశ్రయానికి
# అంతర్జాతీయ పురస్కారం

మొదటి పేజి తరువాయి

2026' (భారత్, దక్షిణాసియాలో ఉత్తమ విమానాశ్రయ సిబ్బంది) అవార్డును గెలుచుకుంది. ఈ విమానాశ్రయానికి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించడం ఇది ఐదోసారి కావడం విశేషం. లండన్‌లో జరిగిన ప్యాసింజర్ టెర్మినల్ ఎక్స్‌పో 2026 కార్యక్రమంలో ఈ అవార్డును అధికారికంగా ప్రకటించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రయాణికుల నుంచి సేకరించిన అభిప్రాయాల ఆధారంగా విమానాశ్రయ సిబ్బంది స్నేహపూర్వక వైఖరి, సేవల నాణ్యతను అంచనా వేసి స్కైట్రాక్స్ ఈ పురస్కారాలను అందిస్తుంది. చెక్-ఇన్, సెక్యూరిటీ, ఇమ్మిగ్రేషన్, బోర్డింగ్ వంటి అన్ని విభాగాల్లో సిబ్బంది పనితీరును దీనికోసం పరిగణనలోకి తీసుకుంటారు. ఈ అవార్డుతో పాటు శంషాబాద్ విమానాశ్రయం మరికొన్ని ఘనతలను కూడా సాధించింది. భారత్, దక్షిణాసియాలో 'రెండో ఉత్తమ ప్రాంతీయ విమానాశ్రయం'గా, 'మూడో ఉత్తమ విమానాశ్రయం'గా నిలిచింది.

# ఆరు గ్యారెంటీలకు రూ.50,713 కోట్లు..

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా మల్లు భట్టి తెలిపారు.

బడ్జెట్ వివరాలు:

ఆరు గ్యారెంటీలకు రూ. 50,713 కోట్లు, సంక్షేమం, అభివృద్ధికి రూ. 1,45,592 కోట్లు, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల కవరేజ్, జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు, 2026-27 ఏడాది పాలిటెక్నిక్ కాలేజీల్లో కొత్తగా 15 కోర్సులు, చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీకి రూ. 400 కోట్లు , దివ్యాంగ విద్యార్థులకు రెట్రో ఫిట్టెడ్ మోటరైజ్డ్ వాహనాల పంపిణీ, వెల్ఫేర్ స్కూల్స్‌లో వసతుల కల్పనకు రూ. 100 కోట్లు, 57 పాలిటెక్నిక్ కాలేజీలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌గా అప్‌గ్రేడేషన్, విద్యాశాఖ పరిధిలోకి స్కిల్ యూనివర్సిటీ, విదేశాల్లో యువతకు ఉపాధి అవకాశాల కోసం కొత్తగా సీఎం ఓవర్సీస్ ఎంప్లాయ్‌మెంట్ కార్యక్రమం, భూ భారతి చట్టం - 2025 అమలు, ఏఐ ఆధారిత 'భూ మిత్ర' చాట్‌బాట్ ప్రవేశపెట్టడం, డ్వాక్రా మహిళలకు రూ. 2,500 కోట్ల వడ్డీ లేని రుణాలు , ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ పెట్టే వారి రుణ వడ్డీ కోసం రూ.350 కోట్లు, ఆలయాల అభివృద్ధికి రూ. 440 కోట్లు, హెచ్ఎండీఏ అభివృద్ధికి రూ. 500 కోట్లు, మిషన్ భగీరథ అర్బన్ కు రూ. 500 కోట్లు, క్యూర్ ఏరియా అభివృద్ధికి రూ. 2,654 కోట్లు, పెట్రోల్, డీజిల్ ఆటోలు ప్రభుత్వ ఖర్చుతో ఈవీలుగా మార్పు, కొత్తగా 17 మెడికల్ కాలేజీల నిర్మాణం, షెడ్యూల్ తెగలకు 100 శాతం సబ్సిడీతో సోలార్ పంపుసెట్లు.

# 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీ నెరవేరుస్తాం

మొదటి పేజి తరువాయి

20 లక్షల ఉద్యోగాల కల్పన హామీ నెరవేరుస్తామని అన్నారు. ఉగాది పచ్చడి జీవితాలను ప్రతిబింబిస్తుందని, షడ్రుచుల తరహాలో జీవితంలోనూ కష్టసుఖాలు ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. 2047 నాటికి తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలిపేలా సంకల్పం తీసుకుని ముందడుగు వేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు.

మన సంస్కృతికి విదేశాల్లో తెలుగువారే బ్రాండ్ అంబాసిడర్లు

'మన పండగలు, ఆచారాల్లోనే సైన్స్ ఉంది. వాస్తు, సూర్య నమస్కారాలు ఇలాంటివే. యోగా, నేచురోపతి కూడా ప్రకృతి నుంచి వచ్చినవే. విలువలతో జీవనం గడిపేవారికి ఉన్న ఆనందం మరెవరికీ ఉండదు. మనకంటే విదేశాల్లోని ప్రవాసాంధ్రులు మన సంస్కృతీ సంప్రదాయాలు పాటించి బ్రాండ్ అంబాసిడర్లుగా మారారు. రాష్ట్రంలో ప్రతి వ్యక్తికీ ఆర్థిక, సామాజిక, ఆరోగ్యభద్రత అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. దివ్యాంగ శక్తి, స్త్రీశక్తి పథకాలతో దివ్యాంగులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ఎంతో ఆనందాన్ని కలిగించింది. సంపన్నులైన 10% మంది సమాజంలో అట్టడుగున ఉన్న 20% మందిని ఆదుకునేలా పీ4 కార్యక్రమాన్ని చేపట్టాం. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి జాతికి అంకితమిస్తాం. దీనివల్ల కృష్ణా డెల్టాకు, విశాఖకు గ్రావిటీతో నీళ్లు వెళతాయి. తాగు, సాగునీటికి, పరిశ్రమలకు అవసరమైన నీటిని సరఫరా చేసేలా నీటి యాజమాన్య చర్యలు చేపడుతున్నాం. వేసవికి ముందే రాష్ట్రంలోని జలాశయాల్లో 65% మేర నీటి నిల్వలు ఉన్నాయి. 2024కు ముందు ఐదేళ్లూ ఎవరూ సంతోషంగా పండగలు చేసుకునే పరిస్థితి లేదు. ఎక్కడ చూసినా భయం, విధ్వంసం, దారుణాలు జరిగాయి. ఇప్పటికీ కుట్రలు చేస్తున్న అలాంటి దుష్టుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

వినియోగదారులకు న్యాయం అందించడంలో అగ్రస్థానం

వినియోగదారులకు న్యాయం అందించడంలో జాతీయస్థాయిలో ఏపీ అగ్రస్థానంలో నిలిచిందని ఒక నివేదిక వెల్లడించింది. యువతకు ఉద్యోగ కల్పనకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నాం. ఇప్పటివరకు 30,607 మందికి ప్రభుత్వోద్యోగాలు ఇచ్చాం. ప్రైవేటురంగంలో 6.28 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాం' అని సీఎం వివరించారు.

జాబ్ ఫస్ట్ కూటమి ప్రభుత్వ విధానం

జాబ్ ఫస్ట్ అనేది కూటమి ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనికి ఉగాది కానుకగా విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌ను జత చేశారు. "శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా వివిధ ప్రభుత్వశాఖల్లో 10,060 ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం. మే 15 నుంచి అక్టోబరు 15 వరకు వీటి నోటిఫికేషన్లు విడుదల చేస్తాం. ఉద్యోగార్థులు సన్నద్ధత, ప్రతిభతో అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరుతున్నాను" అని అందులో పేర్కొన్నారు.

## రూ. 3,24,234 కోట్లతో
# తెలంగాణ 2026-27 వార్షిక బడ్జెట్...


హైదరాబాద్: 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర వార్షిక బడ్జెట్ ను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. రూ. 3,24,234 కోట్లతో బడ్జెట్ ను ఆయన సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్ ప్రసంగం సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాము పాలకులం కాదని, ప్రజా సేవకులమని చెప్పారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసాన్ని తాము సరిదిద్దుతున్నామని చెప్పారు. దేశంలో తెలంగాణను నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమని భట్టి తెలిపారు. జాతీయ వృద్ధి రేటు కంటే తెలంగాణ వృద్ధి రేటు 2.7 శాతం ఎక్కువని వెల్లడించారు. రాష్ట్ర తలసరి ఆదాయం 1.9 రెట్లు పెరిగిందని చెప్పారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని సాధించడమే తమ లక్ష్యమని తెలిపారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.

బడ్జెట్ వివరాలు:

మొత్తం బడ్జెట్ - రూ.3,24,234 కోట్లు, రెవెన్యూ వ్యయం - రూ.2,34,406 కోట్లు, మూలధన వ్యయం - రూ.47,267 కోట్లు, ద్రవ్యలోటు - రూ.58,458 కోట్లు, తలసరి ఆదాయం రూ.4,18,931 కోట్లు, రైతు సంక్షేమం - రూ.23,179 కోట్లు, ఎస్సీ సంక్షేమం - రూ.11,784 కోట్లు, ఎస్టీ సంక్షేమం - రూ.7,937కోట్లు, బీసీ సంక్షేమం - రూ.12,511 కోట్లు, మైనారిటీ సంక్షేమం - రూ.3,769 కోట్లు, విద్యుత్ - రూ.21,285 కోట్లు, విద్యా శాఖ - రూ.26,674 కోట్లు, సివిల్ సప్లయ్ - రూ.7,366 కోట్లు, పరిశ్రమలు - రూ.3,490 కోట్లు, చేనేత - రూ.258 కోట్లు, పశుసంవర్ధక శాఖ - రూ.1,529 కోట్లు, సాగునీటి ప్రాజెక్టులు - రూ.22,615 కోట్లు, రవాణా శాఖ - రూ.12,759 కోట్లు, పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ - రూ.17,907కోట్లు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి - రూ.33,688 కోట్లు, వైద్యం - రూ.13,679 కోట్లు, కార్మికుల సంక్షేమం - రూ.999 కోట్లు, మహిళా శిశు సంక్షేమం - రూ.3,143 కోట్లు, రాజీవ్ యువ వికాసం - రూ.6వేల కోట్లు, గృహ నిర్మాణం - రూ.7,430 కోట్లు, ఐటీ రంగం - రూ.875 కోట్లు, న్యాయ శాఖ - రూ.2,367 కోట్లు.

## గ్యాస్ ధరలపై
# భారీ ఎఫెక్ట్..

మొదటి పేజి తరువాయి




జలసంధిలో నౌకల రాకపోకలను ఏప్రిల్ తర్వాత కూడా ఇలానే అడ్డుకుంటే.. చమురు ధర ఒక బ్యారెల్ 180 డాలర్ల వరకు పెరగొచ్చని సౌదీ అరేబియా అంచనా వేస్తోంది. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఫిబ్రవరి 28న ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా మధ్య యుద్ధం మొదలైన సంగతి తెలిసిందే. యుద్ధానికి ముందు బ్రెంట్ క్రూడ్ ఒక బ్యారెల్‌కు 70 డాలర్లుగా ఉంది. తాజాగా ఒక దశలో అది 119 డాలర్లకు చేరుకుంది . ఈ పరిణామాలపై సౌదీ విదేశీ వ్యవహారాల నిపుణుడు ఉమర్ కరీం మాట్లాడుతూ.."ఎర్ర సముద్రంలోని టెర్మినళ్లపై దాడి జరిగితే.. రవాణాకు అడ్డంకి ఏర్పడితే.. ముడిచమురు ధర 150 డాలర్లకు పెరగడం అసాధ్యమేమీ కాకపోవచ్చు" అని పేర్కొన్నారు.

ఇరాన్ ఇక యురేనియం శుద్ధి చేయలేదు: నెతన్యాహు

హర్మూజ్ ఎఫెక్ట్‌తో గల్ఫ్ దేశాలు కొత్త మార్గాలపై దృష్టిపెడుతోన్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో సౌదీ అరేబియా ఎర్ర సముద్రం మీదుగా చమురు ఎగుమతులను పెంచింది. అక్కడి యాన్బు పోర్టు సమీపంలోని అరామ్‌కో రిఫైనరీపై డ్రోన్ దాడి చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే హర్మూజ్ అంతరాయాలు కొనసాగుతుండగా.. ఎర్రసముద్రం టెర్మినళ్ల పైనా దాడులు కొనసాగితే సంక్షోభం మరింత ముదరొచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

గ్యాస్ ధరలపై భారీ ఎఫెక్ట్..

ఖతార్‌లో ఉన్న ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ క్షేత్రం రస్ లఫాన్‌పై ఇరాన్ దాడి చేసిన సంగతి తెలిసిందే. దీని మరమ్మతులకు సుదీర్ఘ సమయం పట్టే అవకాశం ఉందని పారిస్‌లోని గ్లోబల్ ఎనర్జీ పాలసీ కేంద్ర పరిశోధకురాలు అన్నె సోఫీ అంచనా వేశారు. "నష్ట ప్రభావం ఏ స్థాయిలో ఉందో ఇంకా మనకు తెలియదు. కానీ ఇతర ఎల్ఎన్‌జీ కేంద్రాల్లో గతంలో జరిగిన ఘటనలను బట్టి చూస్తే.. దానిని సాధారణస్థితికి తీసుకురావడానికి నెలల సమయం పట్టొచ్చు. దీంతో గ్యాస్ ధరలపై ప్రభావం భారీగా ఉండొచ్చు" అని పేర్కొన్నారు

## కూటమి ప్రభుత్వం
# రాష్ట్ర యువతకు తీపి కబురు

మొదటి పేజి తరువాయి

జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసినట్లు ఆయన ప్రకటించారు. నిర్దేశిత సమయంలోనే ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం యువత ఆకాంక్షలను మనసుతో అర్థం చేసుకుంటోందని తెలిపారు. ఈ ఏడాది విడుదల చేసే నోటిఫికేషన్ల ద్వారా గ్రూప్ 1, గ్రూప్ 2, ఇంజనీరింగ్, టీచింగ్, యూనిఫాం సర్వీసెస్ వంటి పలు విభాగాల్లో పోస్టులను భర్తీ చేయనున్నట్లు వివరించారు. గత 20 నెలల కాలంలో తమ ప్రభుత్వం 30,607 ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిందని పవన్ గుర్తుచేశారు. ఇటీవల ఉపాధ్యాయ, కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించినప్పుడు యువత కళ్లలో ఆనందం చూశామని తెలిపారు. తాజా ప్రకటన నేపథ్యంలో ఉద్యోగార్థులు ఏమాత్రం సమయం వృథా చేయకుండా ప్రిపరేషన్‌లో నిమగ్నం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఇది నిరుద్యోగులను వంచించడమే..
# చంద్రబాబుది పచ్చి మోసం

అమరావతి: ఉగాది పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేవలం 10,060 పోస్టులతో క్యాలెండర్ విడుదల చేసి, నిరుద్యోగ యువతను నమ్మించి నయవంచన చేశారని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఖాళీలుంటే, ప్రభుత్వం ప్రకటించిన పోస్టుల సంఖ్య "ఖాళీలు బారెడు.. నోటిఫికేషన్లు చారెడు" అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఉగాది రోజున సీఎం చంద్రబాబు 10,060 పోస్టుల భర్తీకి జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేశారు. మే 15 నుంచి అక్టోబరు వరకు ఈ నియామకాలు పూర్తి చేస్తామని, ఇకపై ప్రతి ఏటా ఉగాదికి క్యాలెండర్ ఇస్తామని ప్రకటించారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామన్న హామీని నెరవేరుస్తామని స్పష్టం చేశారు. అయితే, ప్రభుత్వ ప్రకటనపై షర్మిల ఘాటుగా స్పందించారు. "కొండంత రాగం తీసి కూసంత పాట పాడినట్లు" కూటమి ప్రభుత్వ తీరు ఉందని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో చంద్రబాబు చేసింది పచ్చి మోసమని, ముష్టి 10 వేల పోస్టులకు షెడ్యూల్ ఇచ్చి గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. రెండేళ్లుగా నిరుద్యోగులను ఊరించి చివరకు ఉసూరుమనిపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల్లోని ఖాళీలపై ఆమె ప్రభుత్వాన్ని నిలదీశారు. "విద్యాశాఖలో 30 వేలు, పోలీస్ శాఖలో 19,999, ఇంజనీరింగ్ విభాగంలో 20 వేలు, పంచాయతీ రాజ్‌లో 26 వేలు, మున్సిపల్ శాఖలో 27 వేలు, రెవెన్యూలో 13 వేలు, వైద్యశాఖలో 26 వేల ఖాళీలను వెంటనే నింపుతామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?" అని షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలోని 153 విభాగాల్లో కలిపి 1.80 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, రెండేళ్లకు కలిపి కనీసం 50 వేల ఉద్యోగాలనైనా భర్తీ చేయాల్సి ఉందని ఆమె అన్నారు. 50 లక్షల మంది నిరుద్యోగులున్న రాష్ట్రంలో ఇలాంటి క్యాలెండర్లు కాకుండా భారీ స్థాయిలో ఖాళీలను భర్తీ చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. అలాగే, ప్రతిపక్షంలో ఉండగా ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల దరఖాస్తుకు వయోపరిమితిని 42 నుంచి 46 ఏళ్లకు పెంచాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. కోచింగ్ సెంటర్లలో లక్షలు ఖర్చు చేసి ఎదురుచూస్తున్న యువతకు న్యాయం చేయాలని షర్మిల డిమాండ్ చేశారు.

## జగన్ తన మేనల్లుడికి,
# మేనకోడలికి అన్యాయం చేశాడు

అమరావతి: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆయన సోదరి, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మధ్య గత కొంతకాలంగా కొనసాగుతున్న ఆస్తుల వివాదం మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై వారి తల్లి వైఎస్ విజయమ్మ స్వయంగా స్పందించారు. కుటుంబ ఆస్తుల పంపకాలపై పూర్తి స్పష్టతనిస్తూ ఆమె ఓ అడ్వొకేట్ నోటరీ విడుదల చేశారు. ఆ నోటరీ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ లేఖలో ఆమె తన కుమారుడు జగన్ తీరుపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం. "2009లో వైఎస్ రాజశేఖర రెడ్డి గారి మరణం వరకున్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులే . ఆస్తుల పంపకం ఎప్పుడూ జరగ లేదు. అన్ని ఆస్తులను నలుగురు మనుమలకు సమానంగా పంచాలని వైఎస్సార్ ఉద్దేశం. ఇది ఆయన ఆదేశం కూడా. దగ్గర వాళ్ళందరికీ తెలిసిన వాస్తవమిది. ఎంవోయూలో షర్మిలకు రాసిన ప్రతి ఆస్తి న్యాయంగా ఆమెకు చెందాల్సినవే. అందుకే జగన్ ఎంవోయూ రాశాడు (నిజానికి తనకు తక్కువే రాశాడు. సరస్వతి సిమెంట్ తో సహా ఎంవోయూలో లేని యెలహంక ల్యాండ్ కూడా షర్మిలదే. ఇచ్చాను అని చెప్తున్న డబ్బు షర్మిల వాటాకు ఇచ్చిన డివిడెండ్ మాత్రమే). ఆస్తులు విషయంలో జగన్ తన మేనల్లుడికి, మేనకోడలికి ఇప్పటివరకు అన్యాయం చేశాడు. ఎప్పటికైనా న్యాయం చేస్తాడని తన తల్లిగా ఆశిస్తున్నాను. ఆస్తుల పంపకం జరగలేదు. షర్మిలకు ఇచ్చినటువంటి ఆస్తుల లాంటివే వైఎస్సార్ గారు జగన్ కు కూడా ఇచ్చారు. అది ఆస్తి పంపకం కాదు. నిజం ఏమిటో నా దేవుడికి, నా కొడుకుకి కూడా తెలుసు. గోబెల్స్ ప్రచారం చేయడానికి మీరు ఎవరు? మీరు ఎంత కాదన్నా దేవుడి న్యాయమే న్యాయం. అసత్యాల ప్రచారం మానుకోవాలని వైఎస్సార్ భార్యగా చేతులు జోడించి అడుగుతున్నాను. మళ్లీ మళ్లీ మీడియాలో ప్రస్తావించొద్దని వేడుకుంటున్నా. దేవుని సాక్షిగా నేను రాసినవన్నీ వాస్తవాలు మాత్రమే" అంటూ విజయమ్మ తన నోటరీలో పేర్కొన్నారు.

# వాడీవేడిగా తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా కొనసాగాయి. ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో తన బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించగానే.. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఊహించని రీతిలో నిరసన వ్యక్తం చేసింది. ప్రభుత్వం ప్రజల 'చెవిలో పూలు' పెట్టి మోసం చేస్తోందని అంటూ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా తమ చెవుల్లో రంగు రంగుల పువ్వులు పెట్టుకుని సభలోకి వచ్చారు. బడ్జెట్ ప్రసంగం మొదలవ్వగానే బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు దూసుకెళ్లారు. ఆరు గ్యారంటీలు ఏమయ్యాయి? నిరుద్యోగ భృతి ఎక్కడ? రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది? అంటూ నినాదాలతో సభను హోరెత్తించారు. భట్టి విక్రమార్క ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ నేతలు, అనంతరం నిరసనగా సభ నుండి వాకౌట్ చేశారు. సభ నుంచి బయటకు వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శాసనసభ ఎంట్రీ గేట్ వద్ద బైఠాయించి ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వంపై విమర్శలు సంధించారు. "పెళ్లి చేసుకునే ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇప్పుడు మొహం చాటేస్తున్నారు. ఇది పేద మహిళలను వంచించడమే" అని ధ్వజమెత్తారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీ విషయంలో ప్రభుత్వం మాట తప్పిందని, యువతను నట్టేట ముంచిందని ఆరోపించారు. ఈ బడ్జెట్‌లో రైతులు, మహిళలు, నిరుద్యోగులకు కేటాయింపులు నామమాత్రంగానే ఉన్నాయని, ఇది కేవలం అంకెల గారడీ మాత్రమేనని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు.

## చంద్రబాబు పంచాంగ శ్రవణం
# సాక్షిగా ప్రజలకు అబద్ధాలు చెప్పారు

హైదరాబాద్: ముఖ్యమంత్రి చంద్రబాబు పంచాంగ శ్రవణం సాక్షిగా ప్రజలకు అబద్ధాలు చెప్పారని మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు ఆర్కే రోజా మండిపడ్డారు. ప్రజలు సంతోషంగా ఉన్నారన్న సీఎం చంద్రబాబు వ్యాఖ్యలపై ఆమె ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిందని దుయ్యబట్టారు. 18 ఏళ్లు దాటిన ప్రతి మహిళకు నెలకు రూ. 1,500 ఇస్తామన్న హామీ ఏమైంది? అది కేవలం ఓట్ల కోసమేనా? అని ఆమె ప్రశ్నించారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, గత జగనన్న పాలనలో రైతులు, పేదలు ఎలా సంతోషంగా ఉన్నారో ప్రజలందరికీ తెలుసని ఆమె గుర్తు చేశారు. నెలకు రూ. 3,000 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి యువతను నట్టేట ముంచారని, రాష్ట్రంలో నిరుద్యోగులు, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తీరుపై కూడా రోజా విమర్శలు గుప్పించారు. టీటీడీ ఛైర్మన్ పదవి నాకు అన్నం పెడుతుందా, నాకు హైదరాబాద్‌లో చాలా వ్యాపారాలు ఉన్నాయి అని బీఆర్ నాయుడు అన్నారని ఆమె మండిపడ్డారు. "అర్హత లేని వారికి పదవులు ఇస్తే ఇలానే మాట్లాడుతారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్న బీఆర్ నాయుడు తక్షణమే రాజీనామా చేయాలి. అలాంటి వ్యక్తులను తరిమి తరిమి కొట్టాలి" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## కొత్తగా 2 లక్షల చేయూత పింఛన్లు..
# బడ్జెట్‌లో తెలంగాణ సర్కార్ కీలక ప్రకటన

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని పేదలు, వృద్ధులు, అభాగ్యులకు అండగా నిలుస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. 'చేయూత' పథకం కింద కొత్తగా మరో 2 లక్షల మందికి పింఛన్లు మంజూరు చేయనున్నట్లు ప్రకటించింది. శాసనసభలో 2026-27 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సందర్భంగా ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఈ తీపి కబురు అందించారు. ఈ నిర్ణయంతో, చాలా కాలంగా కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు పెద్ద ఊరట లభించినట్లయింది. తమ ప్రభుత్వం సంక్షేమానికే ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని భట్టి విక్రమార్క ఈ సందర్భంగా స్పష్టం చేశారు. బడ్జెట్ కేవలం అంకెల గారడీ కాదని, క్షేత్రస్థాయిలో ప్రతి పేదవాడికి ప్రయోజనం చేకూరాలన్నదే తమ లక్ష్యమని ఆయన వివరించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నిరుపేదల కళ్లలో ఆనందం చూడాలన్నదే తమ ప్రభుత్వ తపన అని, ఈ అదనపు పింఛన్ల మంజూరుతో లక్షలాది కుటుంబాల్లో కొత్త వెలుగులు నిండుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త పింఛన్ల పంపిణీకి ఎలాంటి ఆటంకాలు లేకుండా బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించినట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. ఇప్పటికే పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను గ్రామ, వార్డు స్థాయిల్లో అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తారని చెప్పారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అత్యంత పారదర్శకంగా ఈ సామాజిక భద్రతా పింఛన్లను అందజేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న పింఛన్ లబ్ధిదారులకు అదనంగా ఈ రెండు లక్షల మంది చేరనున్నారు. ఈ చేయూత పథకం ద్వారా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులతో పాటు వివిధ చేతివృత్తుల వారు ఆర్థిక భరోసా పొందనున్నారు. సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తూ, అర్హులైన అందరికీ న్యాయం చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని భట్టి విక్రమార్క పునరుద్ఘాటించారు.

# రేవంత్ రెడ్డి నువ్వు పేదల భూములను గుంజుకుంటుంటే మేము చూస్తూ ఊరుకోం బిడ్డా

ఎకరం భూమి గుంజుకొని 400 గజాలు ఇస్తామనే దరిద్రపు స్కీం రూపకర్త కెసిఆర్.. అందుకు రేవంత్ రెడ్డి కూడా ఏం తక్కువ కాదు

పెద్దలు ఆదేశాలతో పేదల మీద దౌర్జన్యం చేసే బి కేర్ఫుల్ అని పోలీసులను హెచ్చరిస్తున్నాను.

పేదల బతుకులలో మట్టి కొట్టడమేనా మీ ధర్మం అని రేవంత్ రెడ్డిని సూటిగా అడుగుతున్నాను.

అధికారం ఉందని విర్రవీగితే ప్రజలు కేసీఆర్ ఫీజు పీకారు.. మీ ఫీజు కూడా పీకుతారు జాగ్రత్త- ఈటల రాజేందర్



**నిజం న్యూస్ హైదరాబాద్ మార్చి 22:** కోహెడ భూభాదితుల సంఘం ధర్నాలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్. కోహెడ గ్రామంలో ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు భూతల్లిని నమ్ముకొని ఇక్కడ నివసిస్తున్నారు. నాలుగు తరాలుగా ఆ భూములను దున్నుకొని జీవనం కొనసాగిస్తున్నారో... వారికి ఆనాటి ప్రభుత్వాలు ఎంక్వయిరీ చేసి పట్టాలు ఇవ్వడం జరిగింది. 12 సంవత్సరాల పైబడి పేదలు భూముల పైన జీవనం కొనసాగిస్తే ఆ భూములను ముట్టుకునే అధికారం ఎవరికి ఉండదు. రింగ్ రోడ్డు పడుతున్నప్పుడు పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములకు కూడా డబ్బులు ఇచ్చి తీసుకోవాలని మేము డిమాండ్ చేశాము. అప్పుడు అసైన్డ్ భూములు వారికి కూడా డబ్బులు వచ్చాయి. అసైన్డ్ భూములు అమ్ముకునే అధికారం లేదు కానీ అనుభవించే అధికారం శాశ్వతంగా ఉంటుంది. వాటిని గుంజుకునే అధికారం ఎవరికి లేదు.. గవర్నమెంట్ అంటే ఎవడబ్బ జాకీర్ కాదు గవర్నమెంట్ అంటే తెలంగాణ ప్రజలు. బయట రాష్ట్రాలలో 15-20 ఏళ్ల అసైన్డ్ భూముల మీద జీవనం సాగించినవారికి ఆ భూములను అమ్ముకునే అధికారం ఇచ్చారు.. కాని కెసిఆర్ వచ్చిన తర్వాత ఒక దరిద్రపు స్కీం తీసుకొచ్చాడు అదే ల్యాండ్ పూలింగ్....దాని పేరుతో ఒక ఎకరం గుంజుకొని 400 గజాలు ఇచ్చాడు. ప్రభుత్వానికి భూమి ఎక్కడ అవసరం వచ్చినా పేదల భూమి మాత్రమే ఎందుకు గుంజుకుంటున్నారు ? గవర్నమెంట్ భూములు లేవా ? ఆనాడు కెసిఆర్ ఈ భూముల గుంజుకొని 300 గజాల చొప్పున ఇస్తానని ఇప్పటికి ఇవ్వకుండా వారి కళ్ళల్లో మట్టి కొట్టాడు. నాది ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి కూడా అదే చేస్తున్నాడు. నువ్వు మా షావుకారు గుట్టలకు సంబంధించిన భూములకు కంపెన్సేషన్ ఇవ్వు లేకపోతే నీ భరతం పడతామని హెచ్చరిస్తున్నాను. అది చాలక మార్కెట్ కోసం కోహెడలో 159 మంది రైతులు సాగు చేస్తున్న 239 ఎకరాలు భూములను మేము తీసుకుంటాం మీరు ఎవరు అడగొద్దు, ధర్నాలు చేయొద్దు.. చేస్తే కేసులు పెడతాం అంటే చూస్తూ ఊరుకోం బిడ్డ. పేద మహిళలు టెంటు వేసుకుంటే పోలీసోళ్ళు గుంజుకొని వెళ్తున్నారంట... పోలీసులు ఉన్నది పేదల మీద దౌర్జన్యం చేయడానికి కాదు. పోలీసులు ప్రజల కోసం, పేదల కోసం, న్యాయం కోసం, ధర్మాన్ని రక్షించడం కోసం ఉంటారనుకుంటాం.. కానీ పెద్దలు ఆదేశాలతో పేదల మీద దౌర్జన్యం చేస్తే వాళ్లు ఒంటరి వాళ్ళు కాదు బి కేర్ఫుల్ అని హెచ్చరిస్తున్నాను. పాత షావుకారు గుట్టలకు ఏ కంపెన్సేషన్ అయితే ఇస్తా అన్నావో అది ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను. కోహెడ గుట్టలను గుంజుకునే ప్రయత్నం చేయవద్దని డిమాండ్ చేస్తున్నాను. ఒకవేళ తీసుకోవాలి అనుకుంటే ప్రజలు, రైతులతో మాట్లాడి వాళ్ళతో ఆలోచన చేయి.. కానీ అధికారం నీ చేతిలో ఉందని వారిపై దౌర్జన్యం చేస్తే భారతీయ జనతా పార్టీగా ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరిస్తున్నాం. ఏం రాజ్యం నీది, ఏం దౌర్జన్యం మీది, పేదల బతుకులలో మట్టి కొట్టడమేనా మీ ధర్మం అని రేవంత్ రెడ్డిని సూటిగా అడుగుతున్నాను. రేవంత్ రెడ్డి తక్షణమే నీ ఎమ్మార్వో, ఆర్డీవో, రెవెన్యూ అధికారులు వచ్చి రైతులతో మాట్లాడి దీనికి ఒక పరిష్కారం చెప్పమని చెప్పడానికి వచ్చాను నేను. కలెక్టర్ నారాయణ రెడ్డి మీరు వెంటనే స్పందించి నీ ముఖ్యమంత్రి తో మాట్లాడుకుని కోహెడ గుట్టల పేదల భూములకు కంపన్సేషన్ ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నాను. ఆనాటి కేసిఆర్ పభుత్వం ఉందని కళ్ళు నెత్తికెక్కి మమ్మల్ని ఎవరు ఏం చేస్తారు అని విర్రవీగితే... ఫీజు పీకేశారు, పాతాళంలో పాతేశారు. మీరు కూడా మళ్ళీ ఆనాడు కేసీఆర్ ఎలా అయితే పేదల పైన దౌర్జన్యం చేశాడో, పేదల భూములు గుంజుకున్నాడో.. వాళ్లకు ఏ గతి పట్టిందో మీకు అదే గతి పడుతుంది. కోహెడ నడిబొడ్డు నుండి నేను హెచ్చరిస్తున్నాను ఈరోజు నేను ఒక్కడినే రావచ్చు రేపు భారతీయ జనతా పార్టీ మొత్తం వస్తుంది పేదలకు అండగా ఉంటుంది. నాకు చాలా బాధనిపించే అంశం ఏమిటంటే కోహెడ గ్రామం చైతన్యవంతమైన గ్రామం, పెద్ద జనాభా ఉన్న గ్రామం... పేదలు రోడ్లమీద ఉండి ఇంత ఇబ్బంది పడుతుంటే దిక్కుమాలిన పార్టీలు, జెండాలు ఉండొచ్చు... కానీ పేదలకు అండగా ఉండకపోతే బిడ్డ మీ సంగతి చెప్తారని నాయకులను హెచ్చరిస్తున్నాను. కోహెడ గ్రామంలో ఈ సమస్య పరిష్కారంలో మా వంతుగా మీకు అండగా ఉంటానని హామీ ఇస్తున్నాను.

# ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**నిజం న్యూస్ హైదరాబాద్, మార్చి 22:** పాలనలో ఇవాళ తీసుకున్న నిర్ణయాలన్నీ రేపటికి చరిత్ర అవుతాయి గతంలో ఐటీ, ఫార్మా, ఇన్ఫ్రా తదితర అంశాల్లో తీసుకువచ్చిన సంస్కరణలతో హైదరాబాద్ ఎకోసిస్టం వచ్చింది. ప్రపంచంలోని మోస్ట్ లివబుల్ సిటీగా హైదారాబాద్ అభివృద్ధి అయ్యింది. ఇదేమీ ఒక్కరోజులో జరిగింది కాదు. తెల్లవారు ఝామునే తనిఖీల నుంచి వివిధ నిర్ణయాలు ఈ మార్పునకు కారణం అయ్యాయి అప్పుడు నేను సెల్ ఫోన్ గురించి మాట్లాడితే పంపుసెట్ గురించి మాట్లాడాలని విమర్శించారు అయితే గతంలో తీసుకున్న స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు ఫలితాలు ఇచ్చాయి. విభజన తర్వాత ఏపీలో ఒకే చోట పెద్ద మొత్తంలో భూమి లేదు అందుకే రాజధాని కోసం ల్యాండ్ పూలింగ్ అనే ఐడియాను తీసుకువచ్చాం అమరావతి నిర్మాణం జరుగుతుండగా గత పాలకులు దానిని శ్మశానం అని గేలి చేసి విధ్వంసం చేశారు ఇప్పుడు మళ్లీ దానిని పునర్నిర్మిస్తున్నాం. ఇప్పుడు హైదరాబాద్ ప్లస్ గా అమరావతి తయారవుతుంది టెక్నాలజీని అనుసంధానించి స్మార్ట్ సిటీగా, బ్లూ గ్రీన్ రాజధాని నగరం నిర్మాణం చేపడుతున్నాం. ప్రస్తుతం యుద్ధ ప్రభావంతో వివిధ అంశాలపై ఇబ్బందులు వస్తున్నాయి. గ్యాస్ కొరత లాంటివి ఎదుర్కోంటున్నాం యుద్ధం తర్వాత మనల్ని మనం చాలా సర్దుబాటు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రజలందరికీ అవసరమైన నిర్ణయాలు తీసుకుంటోంది అమరావతి తర్వాత మరో పెద్ద ప్రాజెక్టు పోలవరం. గోదావరిలో వచ్చే 50 లక్షల క్యూసెక్కుల వరదను తట్టుకునేలా ఈ ప్రాజెక్టు నిర్మాణం 2019 వరకూ 72 శాతం పనులు కూడా పూర్తి చేశాం. కానీ గత పాలకులు దానిని పట్టించుకోక ధ్వంసం చేశారు రూ.440 కోట్లతో నిర్మించిన డయాఫ్రాం వాల్ వాళ్ల హయాంలో ధ్వంసమైపోయింది. మళ్లీ అదే పనిని రూ.1000 కోట్లతో చేపట్టాల్సి వస్తోంది త్వరలోనే ఆ ప్రాజెక్టు పూర్తి చేసి ఇతర రాష్ట్రాలకూ ప్రయోజనం కలిగేలా చేయవచ్చు. ఏపీలో మూడు రీజియన్లుగా అభివృద్ధి ప్రాజెక్టులు చేపడుతున్నాం. అమరావతిలో త్వరలోనే క్వాంటం కంప్యూటర్ పనిచేయటం ప్రారంభిస్తుంది. త్వరలోనే క్వాంటం కంప్యూటర్ తయారీకి అవసరమైన పరికరాల తయారీ కూడా చేసేలా చేస్తున్నాం ఇప్పుడు గూగుల్ విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు చేయబోతోంది. రిలయన్స్ కూడా డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది

2047 స్వర్ణాంధ్ర ద్వారా రాష్ట్రాభివృద్ధికి విజన్ రూపకల్పన చేశాం వ్యవసాయం, సేవల రంగం, పారిశ్రామిక రంగం అభివృద్ధికి వీలుగా ప్రణాళికలు రూపొందించుకున్నాం ఉద్యాన, ఆక్వా రంగాల్లో కూడా ఎగుమతుల ద్వారా వృద్ధి సాధించేలా చర్యలు చేపట్టాం ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో యువ పారిశ్రామిక వేత్తల అవసరం చాలా ఉంది. దీనిని అందిపుచ్చుకోవాలని కోరుతున్నాను ఏపీని దేశంలోనే అగ్రస్థాయి ఆర్ధిక వ్యవస్థగా తీర్చిదిద్దేలా విజన్ డాక్యుమెంట్ రూపొందించాం

15 శాతం వృద్ధి రేటు నిలకడగా కొనసాగేలా చర్యలు తీసుకున్నాం.

# బడ్జెట్ లో దివ్యాంగుల చొరవ చూపని కాంగ్రెస్కు గుణపాఠం చెబుతాం

హక్కుల పోరాట సమితి జాతీయ సూర్య వంశీ డిమాండ్..



**మార్చి 22 నిజం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో దివ్యాంగులకు ఎన్నో వరాలు అందిస్తామని ప్రకటించి, అధికారంలోకి వచ్చిన తర్వాత, రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో దివ్యాంగుల పట్ల ఎలాంటి సంక్షేమ పథకాలకు బడ్జెట్ కేటాయించకపోవడం, కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి దివ్యాంగులను మోసం చేసిందని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సూర్య వంశీ అన్నారు. ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడిచిపోతున్న మేనీ ఫ్లేస్టో లో దివ్యాంగులకు 4000 పెన్షన్ను 6000 కు పెంచి అందిస్తామని, వృద్ధుల, వితంతువులకు, బీడీ కార్మిక, చేనేత,గీత కార్మికులకు 2000 నుండి 4 వేల పెన్షన్ పెంచి అందిస్తామని అసెంబ్లీలో ఈ విషయంపై మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందని ఆమె అన్నారు. వికలాంగులకు బ్యాక్లాగ్ పోస్టులు అందిస్తామని, ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని చెప్పి ఇప్పటివరకు, ప్రభుత్వం అధికారంలోకి రాగానే మోసం చేశారని, పక్క రాష్ట్రం వాళ్లకు బడ్జెట్ ఉంటుంది, కానీ మన తెలంగాణలో దివ్యాంగులకు ఎటువంటి బడ్జెట్ ఉండదు, ఇంత అన్యాయం సర్కారు అధికారం చేపట్టిన నాటి నుండి ఇప్పటివరకు కనీసం పెన్షన్ 6000 అందించకపోవడం రాష్ట్ర ప్రభుత్వ విఫలం చెందిందని అనేదానికి నిదర్శనంగా నిలిచిందన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేస్తున్న విధంగానే, దివ్యాంగులకు ఈ డిమాండ్లను పూర్తి చేస్తామని చెప్పకపోవడం కాంగ్రెస్ మోసపూరిత పాలనకు అద్దం పడుతుందన్నారు. వికలాంగుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మంద మంద కృష్ణ మాదిగ దివ్యాంగులకు ఇచ్చిన హామీలను అమలు అయ్యేవరకు, దివ్యాంగులతో కలిసి అన్ని అన్ని జిల్లా కలెక్టర్ల కార్యాలయాల ముట్టడి, నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడతామని సూర్య వంశీ హెచ్చరించారు. అప్పటికి ప్రభుత్వం దిగి రాకపోతే దివ్యాంగులతో కలిసి రోడ్లపై ఎక్కడపడితే అక్కడ నిరాహార దీక్షలు చేపడతామని, సీఎం రేవంత్ రెడ్డి స్పందించే వరకు దివ్యాంగులు వదలరని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు డిమాండ్ చేశారు.

# అన్ని పత్రికల, ఎలక్ట్రానిక్ మీడియా సోదరి సోదరుల జర్నలిస్టులకు ఎలాంటి నిబంధన లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించి అందించాలి

అసెంబ్లీ నియోజకవర్గ టీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్రావు అసెంబ్లీలో ప్రస్తావన...




**మార్చి 22 నిజం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో చిన్న, పెద్ద, తేడా లేకుండా, అన్ని ఎలక్ట్రానిక్ మీడియా లకు, యూట్యూబ్ ఛానల్ లకు, వివిధ రంగాలలో ఉన్న ప్రతి గ్రామస్థాయి న్యూస్ రిపోర్టర్ నుండి ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డులు, కనీస వేతనాలు, హెల్త్ఇన్సూరెన్స్ కార్డులు, ఎక్స్గ్రేషియా, ఎలాంటి నిబంధన లేకుండా అందించాలని అసెంబ్లీ లో జీరో అవరణలో అసెంబ్లీ నియోజకవర్గం టిఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు అసెంబ్లీలో స్పీకర్ ద్వారా జర్నలిస్టుల పలు సంక్షేమ పథకాలు అందించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు. పగలనక,రాత్రనక, చలి అనక, వర్షం అనక , అతి నిరుపేద కుటుంబాలు ఎన్నో ఉన్నాయని వారందరూ జర్నలిస్టులు వార్త సేకరణలు చేస్తూ, వార్తలు అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు చేరవేస్తున్నారని, అలాంటి ప్రతి జర్నలిస్టుకు ఇ ఆ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి జర్నలిస్టుకు అన్ని సౌకర్యాలు కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. వారికి ఉండడానికి కూడు గుడ్డ లేని పరిస్థితి కూడా ఉందని ఆయన సభా దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. సర్కులేషన్ అంటూ, ఏవేవో కుంటి సాకులు చూపిస్తూ జర్నలిస్టులకు ఏప్రిల్ నెల చివరి వారంలో వరకు అక్రిడేషన్ తోపాటు, హెల్త్ కార్డులు ప్రభుత్వ ఆస్పత్రిలోనే కాకుండా ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రుల్లో పని చేసే విధంగా అందించాలని, ఇండ్లు అందించాలని, వారి కుటుంబ సభ్యులకు సైతం హెల్త్ కార్డు వర్తించేలా అందించాలని, బస్ ఉచిత బస్ పాస్ తో పాటు, ప్రభుత్వం మాదిరిగా రైల్వే పాస్ , ఎక్స్గ్రేషియా పెంచి అందించాలని ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ఎలాంటి నిబంధన లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు.

# భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా పీజేఆర్ స్టేడియంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్



**నిజం న్యూస్ శేరిలింగంపల్లి ప్రతినిధి, మార్చి 22:** ఆదివారం స్వాతంత్ర సమరయోధులు, దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా స్టీఫెన్ వారి సన్నిహితుల ఆధ్వర్యంలో పీజేఆర్ స్టేడియంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించిన నిర్వాహకులను అభినందిస్తూ దేశం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ వర్ధంతి ఇంత ఘనంగా జరుపుకోవడం మనందరికీ గర్వకారణమని, భగత్ సింగ్ లాంటి వారు చేసిన ప్రాణ త్యాగల ఫలితమే ఈరోజు మనం ఆస్వాదిస్తున్న స్వాతంత్రం అని అన్నారు, ఆయన జీవితం మన ప్రధాని మోదీ కి ,మాలాంటి ఎంతో మంది నాయకులకు స్ఫూర్తి అని, మనం కూడా ఆయన స్ఫూర్తి తో దేశం కోసం దేశా అభివృద్ధి కోసం మనం కూడా ఎంతో కొంత మన బాధ్యతలను నిర్వహించాలన్నారు. ఈరోజు రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేసి, సంవత్సరంలో కనీసం ఒకటి రెండు సార్లైన బ్లడ్ డొనేట్ చేయాలని దీని వలన కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి మనం కూడా చాలా ఆరోగ్యంగా ఉంటామన్నారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అర్జున్, స్టీఫెన్, ప్రభాకర్, శివ, బంటి, మరియు వారి సన్నిహితులు పాల్గొన్నారు.

# రేపిస్ట్' జ్యోతిష్యుడితో సంబంధాల వివాదం ... మహారాష్ట్ర మహిళా కమిషన్ నేత రాజీనామా



**నిజం న్యూస్ మహారాష్ట్ర మార్చి 22:** అత్యాచార ఆరోపణలు ఎదుర్కొంటున్న జ్యోతిష్యుడు అశోక్ ఖరత్‌తో ఆమెకున్న సంబంధాలు, ఫోటోలపై పెద్ద వివాదం చెలరేగడంతో మహారాష్ట్ర రాష్ట్ర మహిళా కమిషన్ అధిపతి రాజీనామా చేశారు. రిటైర్డ్ నేవి ఆఫీసర్ - అశోక్ ఖరట్ బాగోతం. నేవి నుండి రిటైర్ అయిన తరువాత. తనని తాను దేవుడి మనిషిగా - ఆస్ట్రాలజర్ మరియు నరీ?రాలోజిస్ట్ ని అని - నమ్మిస్తూ. ఆడవారిని అసభ్యకరంగా ప్రవర్తిస్తూ హింసిస్తున్నాడు అని నాషిక్ పోలీస్ లు అరెస్ట్ చేసారు. అరెస్ట్ సమయం లో జరిగిన పోలీస్ సెర్చ్ ఆపరేషన్ లో అతని కంప్యూటర్స్ నుండి వివిధ మహిళలకు చెందిన 58 వీడియో లు పెన్ డ్రైవ్ ద్వారా సేకరించారు - విచారణ కొనసాగుతుంది. " మోసపోయే వాళ్ళు ఉన్నంత కాలం -మోసం చేసే వాళ్ళు వివిధ రూపాలు దరిస్తూ మోసం చేస్తూనే ఉంటారు "

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురి ఆహ్వాన పత్రికలు వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించిన స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్.....



**నిజం న్యూస్ కుత్బుల్లాపూర్ ప్రతినిధి, మార్చి 22:** కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుడు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ నివాసం ( షాపూర్ నగర్) లో వివిధ సమస్యలపై వచ్చిన స్థానిక నియోజకవర్గ ప్రజల నుండి వారి వినతులను స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్నింటిని తక్షణమే పరిష్కరించారు. అదేవిధంగా రంజాన్ పండగ పురస్కరించుకొని నియోజకవర్గానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు శ్రీశైలం గౌడ్ నివాసానికి పెద్ద సంఖ్యలో విచ్చేసి వారికి ఒకరికొకరు ఈద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణలో డ్రైవింగ్ లైసెన్స్‌పై కొత్త రూల్స్




**నిజం న్యూస్ హైదరాబాద్, మార్చి 22:** తెలంగాణలో డ్రైవింగ్ లైసెన్స్ రూల్స్ కఠినమవుతున్నాయి. ఇకపై లైసెన్స్ పొందాలంటే పాత రెండు పరీక్షలతో పాటు మరో అదనపు టెస్ట్ తప్పనిసరి. తెలంగాణ రవాణాశాఖ ఏప్రిల్ 1 నుంచి ఈ కొత్త విధానాన్ని అమలు చేయనుంది. ఇప్పటివరకు ఎల్ఎల్ఆర్, డ్రైవింగ్ టెస్ట్‌లే ఉండగా, ఇకపై ముందుగా ఆన్‌లైన్ రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ మాడ్యూల్స్ టెస్ట్ రాయాలి. ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తర్వాతే ఎల్ఎల్ఆర్‌కు దరఖాస్తు చేయాలి. కాగా, ఈ చర్యలతో రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని ప్రభుత్వం భావిస్తోంది.

# శ్రీశైలం మల్లన్నకు రికార్డ్ ఆదాయం.. నెల రోజుల్లో 77.19 కోట్లు




**నిజం న్యూస్ నంధ్యాల(శ్రీశైలం), మార్చి 22:** శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామివారికి ఉగాది మహోత్సవాల వేళ రికార్డ్ స్థాయిలో హుండీ ఆదాయం లభించింది. గత 30 రోజుల్లో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా ? 7,19,58,064 నగదు వచ్చినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. నగదుతో పాటు 122 గ్రాముల బంగారం, 6.5 కేజీల వెండి, వివిధ దేశాలకు చెందిన విదేశీ కరెన్సీని భక్తులు మొక్కుబడిగా చెల్లించుకున్నారు. శనివారం కట్టుదిట్టమైన నిఘా మధ్య ఈ హుండీ లెక్కింపు నిర్వహించారు.

నిజం
దృష్టి తెలుగు న్యూస్
సోమవారం 23- 03 - 2026

# ‘ధురంధర్ 2’పై జక్కన్న టెర్రిఫిక్ ఎనాలిసిస్!



ప్రపంచ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారి సగటు సినీ లవర్, ప్రముఖు ప్రశంసల్ని సొంతం చేసుకుంటున్న మూవీ -ధురంధర్ ది రివేంజ్-. రణ్ వీర్ సింగ్ కథానాయకుడిగా డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ ఆదిత్యధర్ అత్యంత సాహసోపేతంగా తెరకెక్కించిన మూవీ ఇది. ఫస్ట్ పార్ట్ -ధురంధర్- బ్లాక్ బస్టర్ హిట్ కావడం, ప్రపంచ వ్యాప్తంగా సరికొత్త చర్చకు తెరలేపడంతో సీక్వెల్ -ధురంధర్ ది రివేంజ్-పై అంచనాలు తారా స్థాయికి చేరాయి. భారీ అంచనాల నేపథ్యంలో విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద లిట్రల్లీ ర్యాంపేజ్ చేస్తోంది. టాలీవుడ్ ట్రెండ్ బ్రేక్ చేస్తున్న మౌళి ాూఎజవతీఅంవఎవత్ మార్చి 19న భారీ స్థాయిలో పాన్ ఇండియా మూవీగా రిలీజైన ఈ సినిమాపై ప్రేక్షకులు, ప్రముఖులు, సెలబ్రిటీలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. దక్షిణాదికి చెందిన సినీ సెలబ్రిటీలు భరీ స్థాయిలో స్పందిస్తూ టీమ్‌పై హీరో రణ్‌వీర్ సింగ్‌పై, దర్శకుడు ఆదిత్య ధర్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్టార్ డైరెక్టర్.. దేశ వ్యాప్తంగా పాన్ ఇండియా సినిమాల ప్రవాహానికి ఆద్యుడుగా నిలిచిన రాజమౌళి -ధురంధర్ ది రివేంజ్-పై ప్రశంసలు కురిపిస్తూనే టెర్రిఫిక్ ఎనాలసిస్‌ని సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు. 40 ఏళ్ల ‘సింహాసనం’: థియేటర్‌ల వద్ద 144సెక్షన్ పెట్టాల్సొచ్చింది! జక్కన్న దనదైన స్టైల్లో సినిమాపై ప్రశంసల వర్షం కురిపిస్తూ ఆసక్తికరంగా స్పందించారు. తనకు ధురంధర్ 1 బాగా నచ్చింది అంటూనే -ధురంధర్ ది రివేంజ్-పై ఓ రేంజ్‌లో ప్రశంసలు కురిపించారు. -నాకు ధురంధర్ 1 బాగా నచ్చింది. కానీ ది రివేంజ్ పరిమాణంలోనూ, ఆత్మలోనూ అసలు సినిమాని మించిపోయింది. రచన, నటీనటుల ఎంపిక, సాంకేతిక నైపుణ్యం, సంగీతం, ఆ ప్రపంచాన్ని పునఃసృష్టించిన తీరు, డైరెక్షన్ ఇలా అన్ని ఎలాంటి తడబాటు లేకుండా దోషరహితంగా ఉన్నాయి. సమ్మర్ వార్ కు అందాల భామలు రెడీ.. విన్నర్ ఎవరో? కానీ ఇందులోని భావోద్వేగభరితమైన అంశాలే ఈ సినిమాకు అసలైన బలాన్నిచ్చాయి. రచన, భావోద్వేగాలతో నిండిన నిజమైన ఉత్కంఠతను సృష్టించేలా కథలో మలుపులను అద్భుతంగా అల్లింది. ఆదిత్యధర్ మీరు అదరగొట్టారు.4 గంటల నిడివి ఉన్న సినిమానుతీసి విడుదల చేయడానికి ధైర్యం కావాలి. చివరి ఫ్రేమ్ వరకు ప్రేక్షకులు సీట్లకు అతుక్కుతున్నారు. రణ్‌వీర్ సింగ్ మీది అద్భుతమైన నటన మిత్రమా. షెడ్యులో సోదరితో ఉన్న సన్నివేశం నటనలో ఓ మాస్టర్ క్లాస్. ఆ ప్రారంభం నుంచి గుండెను పిండేసే క్లైమాక్స్ వరకు హమ్జా అండ్ జస్కిరత్ గా మీరు మమ్మల్ని మంత్రముగ్ధుల్ని చేశారు. మాధవన్ గారు మీరు దేశం యొక్క నిస్సహాయతను , నిరాశను ఎంత అద్భుతంగా ప్రదర్శించారంటే మీ విజయాన్ని మా విజయంగా భావించాము. ఇంతటి ఘనవిజయానికి చిత్ర బృందానికి అభినందనలు- అంటూ జక్కన్న -ధురంధర్ ది రివేంజ్- టీమ్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. దీనికి సంబంధించిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సందర్భంగా జక్కన్న సినిమాలోని ప్రతి సన్నివేశాన్ని, భావోద్వేగాలని, ప్రధాన ఆర్టిస్టల నటన, దర్శకుడి ప్రభని ప్రశంశిస్తూ ధురంధర్ ది రివేంజ్‌పై ఇచ్చిన టెర్రిఫిక్ ఎనాలిసిస్ అందరినీ ఆకట్టుకుంటోంది. దక్షిణాది సెలబ్రిటీలు ఈ స్థాయిలో -ధురంధర్ ది రివేంజ్-పై ప్రశంసలు కురిపిస్తున్నా ఉత్తరాదికి చెందిర స్టార్స్..ముంబై బ్యాచ్ మన స్థాయిలో స్పందించకపోవడం శోచనీయం.



# ఉస్తాద్ భగత్ సింగ్.. రాశి ఏజ్ ఎక్కువలా అనిపిస్తోందా?

సినిమాలో ఆమె ఉన్న కొన్ని షాట్లలో కాస్త వయసు ఎక్కువగా అనిపిస్తుందని పలువురు నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.



హీరోయిన్ రాశీ ఖన్నా ఏజ్ కోసం ఇప్పుడు సోషల్ మీడియాలో జోరుగా చర్చ సాగుతోంది. ఆమె నటించిన లేటెస్ట్ మూవీ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాకు సంబంధించిన కొన్ని సన్నివేశాలు బయటకు రావడంతో అభిమానుల్లో మిక్స్ రెస్పాన్సులు వస్తున్నాయి. ముఖ్యంగా క్లోజప్ షాట్లలో రాశీ లుక్ పై కొంతమంది ఫ్యాన్స్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సినిమాలో ఆమె ఉన్న కొన్ని షాట్లలో కాస్త వయసు ఎక్కువగా అనిపిస్తుందని పలువురు నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. నిజానికి రాశీ ఖన్నా వయసు ఇప్పటికీ 35 సంవత్సరాలే అయినప్పటికీ, కెమెరా యాంగిల్స్, లైటింగ్ లేదా మేకప్ కారణంగా ఆమె లుక్ అంతగా ఆకట్టుకోలేదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. దీంతో సోషల్ మీడియాలో ఆ అంశంపై చర్చ నడుస్తోంది. ‘ధురంధర్ 2’పై జక్కన్న టెర్రిఫిక్ ఎనాలిసిస్! ాూఎజవతీఅంవఎవత్ అదే సమయంలో రాశీ ఖన్నా నటిస్తున్న మరో ప్రాజెక్ట్ మాత్రం పూర్తి భిన్నమైన స్పందనను తెచ్చుకుంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్ ద్వారా విడుదల కానున్న లుక్కే వెబ్ సిరీస్ లో ఆమె స్టైలిష్, మోడ్రన్ లుక్ లో కనిపిస్తోంది. ఆ సిరీస్ కు సంబంధించిన పోస్టర్లు, టీజర్లు చూస్తే రాశీ ఖన్నా చాలా యంగ్, గ్లామరస్ గా కనిపించిందని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. ఇదే విషయాన్ని ఫ్యాన్స్ సోషల్ మీడియాలో పోల్చుతూ మాట్లాడుతున్నారు. ఒకే సమయంలో రెండు ప్రాజెక్టుల్లో ఇంత భిన్నమైన లుక్స్ ఎలా సాధ్యమయ్యాయో అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. లుక్కేలో ఆమె స్టైలింగ్, కాస్ట్యూమ్స్, మేకప్ అన్నీ కలిపి ఎంతో ఫ్రెష్ గా కనిపించగా, ఉస్తాద్ భగత్ సింగ్ లో మాత్రం ఆ మ్యాజిక్ మిస్సయ్యిందని కొందరు అంటున్నారు. టాలీవుడ్ ట్రెండ్ బ్రేక్ చేస్తున్న మౌళి అందుకు గల కారణాలపై నెటిజన్లు తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు. సినిమా షూటింగ్ సమయంలో ఉపయోగించే లైటింగ్, కెమెరా లెన్స్, కలర్ గ్రేడింగ్ వంటి టెక్నికల్ ఎలిమెంట్స్ లుక్స్ ను ప్రభావితం చేస్తాయని వారు చెబుతున్నారు. అలాగే, పాత్రకు అనుగుణంగా మేకప్, హెయిర్ స్టైల్ కూడా మారుతుంటాయని, అందువల్లే ఈ తేడా వచ్చి ఉండొచ్చని అంటున్నారు. అయితే రాశీ ఖన్నా అభిమానులు మాత్రం ఆమెపై పూర్తి నమ్మకంతో ఉన్నారు. సినిమాను థియేటర్స్ లో చూసిన తర్వాత కథ, పాత్ర చూస్తే ఆమె నటన, ప్రెజెన్స్ ఆకట్టుకుంటుందని వారు భావిస్తున్నారు. కేవలం కొన్ని క్లోజప్ షాట్ల ఆధారంగా నిర్ణయం తీసుకోవడం సరైంది కాదని సోషల్ మీడియాలో ఆమెకు మద్దతుగా పోస్టులు పెడుతున్నారు. మొత్తానికి, ఒకే సమయంలో రెండు భిన్నమైన లుక్స్ తో రాశీ ఖన్నా మరోసారి చర్చకు దారి తీసింది. ఉస్తాద్ భగత్ సింగ్ లో ఆమె పాత్ర ఎలా ఉందో సినిమా చూసిన వారికే తెలుస్తోంది. అదే సమయంలో లుక్కే వెబ్ సిరీస్ తో ఆమె ఎంతవరకు ప్రేక్షకులను ఆకట్టుకుంటుందో చూడాలి.

# టాలీవుడ్ ట్రెండ్ బ్రేక్ చేస్తున్న మౌళి

**మౌళి నుంచి గతేడాది వచ్చిన లిటిల్ హార్ట్స్ సినిమా సుమారు రూ.40 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించడం అతని కెరీర్‌కు పెద్ద టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది.**

యూట్యూబ్ వేదికగా తన ప్రత్యేకమైన కామెడీ టైమింగ్‌తో గుర్తింపు తెచ్చుకున్న మౌళి తన కెరీర్‌లో మరో కీలక మలుపు దిశగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటివరకు చిన్న బడ్జెట్ సినిమాలతోనే విజయాలు అందుకున్న ఆయన, ఇప్పుడు ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్‌తో కలిసి క్రైమ్ కామెడీ జానర్‌లో కొత్త ప్రాజెక్ట్‌కు సిద్ధమవుతున్నారనే వార్త టాలీవుడ్‌లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ముఖ్యంగా ఈ సినిమా ఇంకా అధికారికంగా ప్రకటించకముందే ట్రేడ్ వర్గాల్లో బిజినెస్ చర్చలు మొదలవడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. 00:00 / 01:00 ‘ధురంధర్ 2’పై జక్కన్న టెర్రిఫిక్ ఎనాలిసిస్! ాూఎజవతీఅంవఎవత్ సెట్స్ పైకి వెళ్లకుండానే.. సాధారణంగా స్టార్ హీరోల సినిమాలకు కూడా షూటింగ్ ప్రారంభం అయిన తర్వాతే డిస్ట్రిబ్యూషన్, బిజినెస్ డీల్స్ మొదలవుతాయి. అయితే మౌళి ప్రాజెక్ట్ మాత్రం సెట్స్‌పైకి వెళ్లకముందే ట్రేడ్ సర్కిల్స్‌లో చర్చకు రావడం అతనిపై ఉన్న నమ్మకాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది. ఇది కేవలం హైప్ కాదు, కంటెంట్‌పై మరియు హీరో మార్కెట్‌పై ఉన్న విశ్వాసానికి సంకేతంగా సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. మౌళి కెరీర్ ను మార్చేసిన లిటిల్ హార్ట్స్ 40 ఏళ్ల ‘సింహాసనం’: థియేటర్‌ల వద్ద 144సెక్షన్ పెట్టాల్సొచ్చింది! మౌళి నుంచి గతేడాది వచ్చిన లిటిల్ హార్ట్స్ సినిమా సుమారు రూ.40 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించడం అతని కెరీర్‌కు పెద్ద టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది. దాని కంటే ముందు 90స్ మిడిల్ క్లాస్ అనే వెబ్‌సిరీస్ చేసినప్పటికీ, అది వెబ్‌సిరీస్ మాత్రమే. మౌళి చేసింది ఒక్క సినిమానే. ఆ ఒక్క సినిమాతోనే ట్రేడ్ నమ్మకం సంపాదించడం అరుదైన విషయం. ఈ సక్సెస్‌తో అతని మార్కెట్ విలువ పెరిగి, బయ్యర్లు, డిస్ట్రిబ్యూటర్లు ఆయన తదుపరి ప్రాజెక్టులపై ఆసక్తి చూపుతున్న పరిస్థితి కనిపిస్తోంది. సమ్మర్ వార్ కు అందాల భామలు రెడీ.. విన్నర్ ఎవరో? క్రైమ్ కామెడీగా తెరకెక్కనున్న సినిమా ఇక మౌళి చేయబోయే ఈ కొత్త సినిమా క్రైమ్ కామెడీ జానర్‌లో తెరకెక్కనుండటం మరో ప్రత్యేకత. మౌళి సహజమైన హాస్యానికి క్రైమ్, థ్రిల్, సస్పెన్స్ ఎలిమెంట్స్ జోడించడం ద్వారా కొత్త అనుభూతిని అందించాలనే ప్రయత్నంగా ఈ ప్రాజెక్ట్‌ను చూస్తున్నారు. డైరెక్టర్ మురళి ఈ కథను మౌళి స్టైల్‌కు తగ్గట్టు డిజైన్ చేసినట్లు సమాచారం. కామెడీతో పాటు టెన్షన్‌ను కలిపే ఈ జానర్ ప్రస్తుతం ప్రేక్షకుల్లో మంచి డిమాండ్ కలిగి ఉండటం కూడా ఈ సినిమాకు ప్లస్ పాయింట్‌గా మారనుంది. బన్నీ కొత్త మూవీ.. టీమిండియా క్రికెటర్ వైఫ్ యాక్ట్ చేస్తుందా? డెబ్యూ డైరెక్టర్ తో మౌళి రిస్క్ మరో ముఖ్యమైన అంశం మౌళి డిజిటల్ ఫాలోయింగ్. ‘90స్’ వెబ్ సిరీస్ ద్వారా ఆయనకు వచ్చిన క్రేజ్, సోషల్ మీడియా ద్వారా ఏర్పడిన యూత్ కనెక్ట్ థియేటర్లలో కూడా స్పష్టంగా కనిపించింది. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల నుంచి వచ్చిన ఈ ఫ్యాన్ బేస్ లిటిల్ హార్ట్స్ సక్సెస్ కు కూడా ప్రధాన కారణంగా మారింది. ఇప్పుడు అదే మద్దతు ఈ కొత్త సినిమాకు కూడా భారీ ఓపెనింగ్స్‌ను తీసుకురాగలదని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక డెబ్యూ డైరెక్టర్ మురళితో మౌళి కాంబినేషన్ కూడా ఆసక్తికరంగా మారింది. కొత్త దర్శకులతో పని చేయడం రిస్క్ అయినా, కంటెంట్ బలంగా ఉంటే అది పెద్ద అవకాశంగా మారుతుందని ఇటీవల వచ్చిన ట్రెండ్ చెబుతోంది. మౌళి కూడా అలాంటి కథలనే ఎంచుకుంటూ తన కెరీర్‌ను స్ట్రాటజిక్‌గా ముందుకు తీసుకెళ్తున్నట్లు కనిపిస్తోంది. మొత్తంగా చూస్తే, మౌళి ఈ ప్రాజెక్ట్‌తో టాలీవుడ్‌లో మారుతున్న ట్రెండ్‌కు ప్రతీకగా నిలుస్తున్నారు. స్టార్‌డమ్ కంటే కంటెంట్‌కు ప్రాధాన్యత పెరుగుతున్న ఈ సమయంలో, డిజిటల్ క్రేజ్‌ను థియేటర్ సక్సెస్‌గా మార్చగల హీరోగా ఆయన ఎదుగుతున్నారు.

# 40 ఏళ్ల ‘సింహాసనం’: థియేటర్‌ల వద్ద 144సెక్షన్ పెట్టాల్సొచ్చింది!

**తారాగణం విషయానికి వస్తే.. జయప్రద, రాధలతో పాటు బాలీవుడ్ నటి మందాకినిని ఈ సినిమాతోనే తెలుగు తెరకు పరిచయం చేశారు.**




తెలుగు చలనచిత్ర చరిత్రలో సాహసాలకు మారుపేరు సూపర్‌స్టార్ కృష్ణ. ఆయన కెరీర్‌లోనే కాకుండా టాలీవుడ్ రికార్డుల పుటల్లో చెరగని ముద్ర వేసిన సినిమా సింహాసనం. 1986 మార్చి 21న విడుదలైన ఈ చిత్రం నేటితో అంటే 2026 మార్చి 21 నాటికి విజయవంతంగా 40 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఒకానొక దశలో వరుస ఫ్లాపులతో ఇబ్బందుల్లో ఉన్న కృష్ణను ఈ సినిమా మళ్లీ తిరుగులేని సూపర్ పవర్‌గా నిలబెట్టింది. అప్పట్లో యంగ్ హీరోల దూకుడుకు చెక్ పెడుతూ తన బాక్సాఫీస్ స్టామినా ఏంటో ఈ జానపద బ్రహ్మాండంతో ఆయన నిరూపించారు. ‘ధురంధర్ 2’పై జక్కన్న టెర్రిఫిక్ ఎనాలిసిస్! ాూఎజవతీఅంవఎవత్ 50లక్షలతో సెట్ వేసారు: ఈ సినిమా వెనుక కృష్ణ చేసిన కృషీ సాహసం సామాన్యమైనవి కావు. ఒకేసారి తెలుగులో -సింహాసనం- హిందీలో -సింఘాసన్- పేరుతో రెండు భాషల్లోనూ అత్యంత భారీ బడ్జెట్‌తో చిత్రీకరించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఇంతటి భారీ పీరియడ్ సినిమాను కేవలం 60 రోజుల్లో అంటే రెండు నెలల రికార్డు సమయంలో షూటింగ్ పూర్తి చేసి సంచలనం సృష్టించారు. పద్మాలయా స్టూడియోస్‌లో అప్పట్లోనే 50 లక్షల రూపాయల ఖర్చుతో వేసిన భారీ సెట్లు చూడటానికి సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు క్యూ కట్టేవారంటే ఈ సినిమా స్థాయి ఏంటో అర్థం చేసుకోవచ్చు. టాలీవుడ్ ట్రెండ్ బ్రేక్ చేస్తున్న మౌళి 70ఎంఎం 6 ట్రాక్ స్టీరియో ఫోనిక్ సౌండ్: సాంకేతికత విషయంలో కృష్ణ ఎప్పుడూ ఒక అడుగు ముందే ఉండేవారు. ఆ క్రమంలోనే టాలీవుడ్‌కు తొలి 70ఎంఎం 6 ట్రాక్ స్టీరియో ఫోనిక్ సౌండ్‌ను ఈ చిత్రం ద్వారానే పరిచయం చేశారు. అంతేకాకుండా సూపర్‌స్టార్ కృష్ణ స్వీయ దర్శకత్వంలో వచ్చిన తొలి సినిమా కూడా ఇదే. కథ, స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్, దర్శకత్వ బాధ్యతలన్నీ తనే భుజానికెత్తుకుని విక్రమసింహ, ఆదిత్య వర్ధనుడు అనే రెండు విభిన్న పాత్రల్లో అద్భుతమైన ద్విపాత్రాభినయంతో ప్రేక్షకులను మెప్పించారు. సమ్మర్ వార్ కు అందాల భామలు రెడీ.. విన్నర్ ఎవరో? అజయ్ దేవగన్ తండ్రి ఫైట్స్ అందించారు: తారాగణం విషయానికి వస్తే.. జయప్రద, రాధలతో పాటు బాలీవుడ్ నటి మందాకినిని ఈ సినిమాతోనే తెలుగు తెరకు పరిచయం చేశారు. అలాగే షోలే ఫేమ్ అంజాద్ ఖాన్ నటించిన మొదటి తెలుగు చిత్రం కూడా ఇదే కావడం విశేషం. సంగీత దర్శకుడు బప్పీలహరిని టాలీవుడ్‌కు తీసుకువచ్చి ఆకాశంలో ఒక తార వాహ్వా నీ యవ్వనం వంటి క్లాసిక్ హిట్స్ అందించారు. వీరు దేవగణ్ ఫైట్స్, వివిఎస్ఆర్ స్వామి ఛాయాగ్రహణం ఈ సినిమాను సాంకేతికంగా మరో మెట్టు ఎక్కించాయి. బన్నీ కొత్త మూవీ.. టీమిండియా క్రికెటర్ వైఫ్ యాక్ట్ చేస్తుందా? ఇది యూనిక్ రికార్డ్: ఈ సినిమా సృష్టించిన ప్రభంజనం ఎంతటిదంటే విజయవాడలో థియేటర్ల వద్ద జనాన్ని నియంత్రించడం పోలీసులకు సాధ్యం కాలేదు. టాలీవుడ్ చరిత్రలో మొదటిసారిగా ఒక సినిమా విడుదల సమయంలో థియేటర్ల వద్ద 144 సెక్షన్ విధించాల్సి వచ్చింది. టికెట్ ఉన్నవారిని మాత్రమే ఆ వీధిలోకి అనుమతించే పరిస్థితి నెలకొంది. రోడ్లన్నీ జనంతో నిండిపోవడంతో ట్రాఫిక్‌ను ఇతర మార్గాలకు మళ్లించారు. ఆ రోజుల్లోనే ఈ సినిమా తెలుగులో 1.50 కోట్లు రెండు భాషల్లో కలిపి 2.5 కోట్లకు పైగా వసూళ్లు సాధించి ఆల్ టైమ్ రికార్డులను తిరగరాసింది. 400 బస్సుల్లో అభిమానులు: కేవలం వసూళ్లలోనే కాదు వేడుకల్లోనూ సింహాసనం సరికొత్త రికార్డులను నెలకొల్పింది. మద్రాసులో శతదినోత్సవ వేడుక జరుపుకున్న తొలి తెలుగు సినిమాగా ఇది నిలిచింది. చెన్నైలోని విజిపి గార్డెన్స్‌లో జరిగిన ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ నుంచి సుమారు 400 బస్సుల్లో అభిమానులు తరలిరావడం చూసి తమిళనాడు ప్రభుత్వం నివ్వెరపోయింది. ఇలా ప్రతి అంశంలోనూ సాహసానికి ప్రతిరూపంగా నిలిచిన -సింహాసనం- సూపర్‌స్టార్ కృష్ణ కెరీర్‌లో మరో పదేళ్ల పాటు తిరుగులేని ఇమేజ్‌ను కట్టబెట్టింది.

# పవర్ స్టార్ పవణ్ కల్యాణ్ టెర్రిఫిక్ ప్లాన్!



పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ క్రియాశీల రాజకీయాల్లో బిజీగా ఉన్నారు. ఏపీ రాజకీయాల్లో కింగ్ మేకర్‌గా ఎదిగిన పవన్ టీడీపీ అధికారంలోకి రావడానికి ప్రధాన పాత్ర పోషించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఏపీ డిప్యూటీ సీఎంగా పదవీ బాధ్యతల్ని నిర్వర్తిస్తున్న పవన్ కల్యాణ్ ఓ పక్క రాజకీయాల్లో చక్రం తిప్పుతూనే మరో పక్క సినిమాల్లోనూ బిజీ బిజీగా గడిపేస్తున్నారు. రాజకీయాలని, సినిమాలని బ్యాలెన్స్ చేసుకుంటూ టెర్రిఫిక్ ప్లాన్‌తో ముందుకు సాగుతున్నారు. ఒక్కో సినిమాకు పర్టికులర్‌గా కొన్ని డేస్ కేటాయిస్తూ పర్‌ఫెక్ట్ ప్లానింగ్‌తో పూర్తి చేస్తున్నారు. ‘ధురంధర్ 2’పై జక్కన్న టెర్రిఫిక్ ఎనాలిసిస్! ాూఎజవతీఅంవఎవత్ పవన్ కల్యాణ్ నటించిన లేటెస్ట్ మూవీ -ఉస్తాద్ భగత్‌సింగ్-. హరీష్ శంకర్ డైరెక్ట్ చేసిన ఈ సినిమా మార్చి 19న విడుదలై సూపర్ హిట్ టాక్‌తో రన్నవుతోంది. ఈ మూవీని పవన్ రాకెట్ స్పీదుతో పూర్తి చేయడం తెలిసిందే. ఈ సినిమా కోసం పవన్ 40 నుంచి 45 రోజుల మాత్రమే కేటాయించి సినిమాని ఆ డేస్‌లోనే పూర్తి చేశారు. ఇప్పుడు ఇదే ప్లాన్‌ని తన తదుపరి సినిమాలకు కూడా అప్లై చేస్తూ చక చకా పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేసుకన్నారని తెలిసింది. -ఉస్తాద్ భగత్‌సింగ్- తరువాత పవన్ మరో భారీ యాక్షన్ డ్రామాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. టాలీవుడ్ ట్రెండ్ బ్రేక్ చేస్తున్న మౌళి స్టైలిష్ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో రామ్ తాళ్లూరి ఈ భారీ ప్రాజెక్ట్‌ని నిర్మించబోతున్నారు. గత కొన్నేళ్లుగా వాయిదా పడుతూ వస్తున్న సురేందర్‌రెడ్డి, పవన్‌కల్యాణ్ మూవీ త్వరలో సెట్స్ పైకి వెళ్లబోతోంది. వక్కంతం వంశీ కథా సహకారం అందిస్తున్నారు. ఈ మూవీకి కూడా పవన్ 45 రోజులు మాత్రమే షూటింగ్‌కు కేటాయిస్తున్నారట. ఆ టైమ్‌లోనే ఆయనకు సంబంధించిన షూటింగ్ పోర్షన్‌ని పూర్తి చేయాల్సి ఉంటుంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని కాబినేషన్ సీన్‌లు, ఇతరత్రా ప్లాన్ చేసుకునే పనిలో ఉన్నారట సురేందర్‌రెడ్డి. 40 ఏళ్ల ‘సింహాసనం’: థియేటర్‌ల వద్ద 144సెక్షన్ పెట్టాల్సొచ్చింది! దీనితో పాటు పవన్ మరో క్రేజీ ప్రాజెక్ట్‌కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్‌ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ భారీ యాక్షన్ డ్రామాని తెరపైకి తీసుకురావాలనే ప్రయత్నాల్లో ఉన్నట్టుగా చెబుతున్నారు. దీనికి మోహన్ రాజా దర్శకత్వం వహిస్తారని, ఈ ప్రాజెక్ట్ కోసం కూడా పవన్ 45 రోజుల కాల్షీట్స్ కేటాయించే అలోచనలో ఉన్నారని ఇన్ సైడ్ టాక్. మోహన్ రాజా ఆ మధ్య మెగాస్టార్ చిరంజీవితో -గాడ్‌ఫాదర్- మూవీని రూపొందించిన విషయం తెలిసిందే. సమ్మర్ వార్ కు అందాల భామలు రెడీ.. విన్నర్ ఎవరో? ఇందులో పవన్ కల్యాణ్ క్యారెక్టర్ పవర్ ఫుల్‌గా ఉంటుందని, క్యారెక్టర్ డ్రివెన్ స్టోరీగా దీన్ని తెరపైకి తీసుకురావాలనే ఆలోచనలో దర్శకుడు మోహన్ రాజా ఉన్నాయని తెలిసింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే అఫీషియల్‌గా ఈ ప్రాజెక్ట్‌ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వర్గాలు ప్రకటించే అవకాశం ఉందని చెబుతున్నారు. పవన్‌తో తొలి సారి పీపుల్ మీడియా ఫ్యాక్టరీ -బ్రో- మూవీని నిర్మించిన విషయం తెలిసిందే.

# శ్రద్ధాకపూర్ జీవితంలో అత్యంత సాహసోపేతమైన పాత్ర!



కళ కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టిన మహోన్నత జానపద కళాకారిణి విఠాబాయి భౌ మాంగ్ నారాయణగాంకర్ జీవిత కథ ఇప్పుడు -విఠా- పేరుతో వెండితెరపై ఆవిష్కృతం కాబోతోంది. మహారాష్ట్రకు చెందిన ఈ లెజెండరీ తమాషా (జానపద నృత్యం) కళాకారిణి జీవితం సామాన్యులకు సైతం స్ఫూర్తినిస్తుంది. సురభి నాటక కళాకారుల అంకితభావానికి ఏమాత్రం తీసిపోని విధంగా.. ఈ కళాకారిణి తన జీవితాంతం కళకే అంకితమయ్యారు. ఇప్పుడు ఆమె బయోపిక్ లో బాలీవుడ్ నటి శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్ర పోషిస్తుండటం విశేషం. ‘ధురంధర్ 2’పై జక్కన్న టెర్రిఫిక్ ఎనాలిసిస్! ాూఎజవతీఅంవఎవత్ విఠాబాయి జీవితంలో జరిగిన ఒక సంఘటన వింటే ఎవరికైనా ఒళ్లు గగుర్పొడుస్తుంది. ఒకసారి ఆమె స్టేజీపై ప్రదర్శన ఇస్తుండగా ప్రసవ వేదన మొదలైంది. ఏమాత్రం వెనకడుగు వేయకుండా.. వేదిక వెనుకకు వెళ్లి బిడ్డకు జన్మనిచ్చారు. అక్కడ సర్జికల్ పరికరాలు లేకపోవడంతో అందుబాటులో ఉన్న ఒక రాతితో బొడ్డు పేగును కోసి, బిడ్డను పక్కన పడుకోబెట్టారు. ఆ వెంటనే ఏమీ జరగనట్లుగా తిరిగి వేదికపైకి వచ్చి తన పెండింగ్ ప్రదర్శనను పూర్తి చేసి అందరినీ విస్మయానికి గురిచేశారు. ాశ్రీంశీ =ముఃు - టాలీవుడ్ ట్రెండ్ బ్రేక్ చేస్తున్న మౌళి విఠాభాయి జీవితంలో ఇంకా ఎన్నో సాహసఘట్టాలు ఉన్నాయి. భారత్-చైనా యుద్ధం జరుగుతున్న క్లిష్ట సమయంలో విఠాబాయి ప్రదర్శనలు దేశభక్తిని చాటాయి. యుద్ధ భూమిలో అలసిపోయిన భారత సైనికులకు తన జానపద ప్రదర్శనల ద్వారా వినోదాన్ని, మానసిక ఉల్లాసాన్ని పంచిన గొప్ప దేశభక్తురాలు ఆమె. సరిహద్దుల్లో సైనికుల నడుమ ఆమె చేసిన నృత్యాలు ఆనాటి కాలంలో ఎంతో ప్రాచుర్యం పొందాయి. కేవలం వినోదం కోసమే కాకుండా..సామాజిక చైతన్యం కోసం విఠాభాయి తన కళను ఆయుధంగా మలుచుకున్నారు. 40 ఏళ్ల ‘సింహాసనం’: థియేటర్‌ల వద్ద 144సెక్షన్ పెట్టాల్సొచ్చింది! మహారాష్ట్రలో తమాషా కళకు విఠాబాయి ఒక బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచారు. తన విలక్షణమైన శైలితో.. అద్భుతమైన అభినయంతో దశాబ్దాల పాటు ప్రజలను అలరించారు. విఠా భాయి ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం అనేక పురస్కారాలతో గౌరవించింది. జానపద కళను బతికించడం కోసం ఆమె పడ్డ తపన, ఎదుర్కొన్న పేదరికం, సామాజిక వివక్షను నేటి బయోపిక్‌లో కళ్లకు కట్టినట్లు చూపించబోతున్నారు. ఈ సినిమాలో శ్రద్ధా కపూర్ తన కెరీర్‌లోనే అత్యంత సవాలుతో కూడుకున్న పాత్రను పోషిస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా మరాఠీ యాసతో పాటు సంప్రదాయ -లావణి- నృత్య రీతుల్లో శిక్షణ పొందుతోంది. ఇంతటి సాహసోపేతమైన మహిళా కళాకారిణి కథను నేటి తరానికి పరిచయం చేయడం ఎంతో అవసరమని చిత్ర బృందం భావిస్తోంది. విఠాబాయి జీవితం కళాకారుల పై సమాజానికి ఉన్న దృక్పథాన్ని మారుస్తుందని.. ముఖ్యంగా ప్రసవ సమయంలో ఆమె చూపిన ధైర్యం మాతృత్వానికి, వృత్తిలో అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తుంది. -విఠా- చిత్రానికి ప్రముఖ మరాఠీ దర్శకుడు సంజయ్ జాదవ్ దర్శకత్వం వహిస్తున్నారు. లోక్ మన్యం ప్రొడక్షన్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మరాఠీ- హిందీ చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈ ప్రాజెక్ట్ కోసం పనిచేస్తున్నారు.

# పాకిస్తాన్‌లో పైరసీ డౌన్‌లోడ్‌లలో రికార్డ్!



భారతీయ చలనచిత్ర పరిశ్రమను పట్టిపీడిస్తున్న పైరసీ భూతం ఇప్పుడు ప్రతిష్టాత్మక చిత్రం -దురంధర్ 2-ను కూడా వదలడం లేదు. మార్చి 19న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన కొన్ని గంటల్లోనే ఈ సినిమా పైరేటెడ్ వెర్షన్ పాకిస్తాన్‌లో ప్రత్యక్షం కావడం సంచలనం సృష్టిస్తోంది. గతంలో -దురంధర్- మొదటి భాగం పాకిస్తాన్‌లో అత్యధికంగా పైరసీలో డౌన్ లోడ్ చేయబడిన చిత్రంగా రికార్డు సృష్టించగా, ఇప్పుడు దాని సీక్వెల్ కూడా అదే బాటలో పయనిస్తోంది. పాక్ యువత థియేటర్లకు వెళ్లే అవకాశం లేకపోయినా.. ఇంటర్నెట్ వేదికగా ఈ సినిమాను చూసేందుకు ఎగబడుతున్నారు. ‘ధురంధర్ 2’పై జక్కన్న టెర్రిఫిక్ ఎనాలిసిస్ లాహోర్‌కు చెందిన ఖలీద్ మహమ్మద్ అనే జర్నలిస్ట్ తన ఇంట్లోనే -దురంధర్ 2- పైరేటెడ్ వెర్షన్ చూస్తున్న ఫోటోలను ఎక్స్ (ట్విట్టర్)లో షేర్ చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీనిపై చిత్ర యూనిట్ రీసెర్చ్ కన్సల్టెంట్ ఆదిత్య రాజ్ కౌల్ స్పందిస్తూ.. --పాకిస్తానీ టెర్రరిస్టులను నలిపేస్తున్న ఇండియన్ సినిమాను చూడకుండా పాకిస్తానీయులు ఉండలేకపోతున్నారు-- అంటూ వ్యాఖ్యానించారు. సినిమాలోని ట్విస్టులు, ఉత్కంఠను థియేటర్లలోనే అనుభవించాలని దర్శకుడు ఆదిత్య ధర్ ఎంత వేడుకున్నా.. సరిహద్దుల అవతల పైరసీ ఆగడం లేదు. టాలీవుడ్ ట్రెండ్ బ్రేక్ చేస్తున్న మౌళి ప్రస్తుతం గల్ఫ్ దేశాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, యుద్ధ వాతావరణం కారణంగా అక్కడ వినోద రంగం కుదేలైంది. అయినా కానీ అక్కడి భారతీయులు, స్థానికులు పైరసీ లింకుల ద్వారా -దురంధర్ 2-ను వీక్షిస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. 3.5/5 రేటింగ్‌తో అద్భుతమైన పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ సినిమాను పైరసీ కిల్ చేయడం పట్ల చిత్ర బృందం ఆందోళన వ్యక్తం చేస్తోంది. రణవీర్ సింగ్ తన నటనతో సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లారని ప్రశంసలు వస్తున్న తరుణంలో ఈ లీకులు కలవరపెడుతున్నాయి. 40 ఏళ్ల ‘సింహాసనం’: థియేటర్‌ల వద్ద 144సెక్షన్ పెట్టాల్సొచ్చింది! గతంలో విడుదలైన -దురంధర్- మొదటి భాగాన్ని పాకిస్తాన్ - గల్ఫ్ దేశాల్లో సుమారు 1.5 కోట్లకు పైగా నెటిజన్లు పైరసీలో వీక్షించినట్లు అంచనా. ముఖ్యంగా పాకిస్తాన్‌లో భారతీయ సినిమాలపై నిషేధం ఉన్నా అక్కడి ప్రజలు గూగుల్ , టెలిగ్రామ్ వంటి ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా సినిమాలను డౌన్ లోడ్ చేసుకుంటున్నారు. గల్ఫ్ వాసులు కూడా థియేటర్ల కొరత లేదా ఇతర కారణాల వల్ల పైరసీ వెబ్‌సైట్‌లపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారు. పాకిస్తాన్ , గల్ఫ్ దేశాల్లో అత్యధికంగా పైరసీకి గురైన భారతీయ సినిమాల జాబితాలో బాహుబలి 2, దంగల్, పఠాన్ యానిమల్ వంటి చిత్రాలు మొదటి వరుసలో ఉన్నాయి. ఇప్పుడు -దురంధర్ 2- కూడా ఆ జాబితాలోకి చేరిపోవడం విశేషం. ఎంత టెక్నాలజీ వాడి పైరసీని అడ్డుకోవాలని ఆదిత్య ధర్ బృందం ప్రయత్నిస్తున్నా గ్లోబల్ నెట్‌వర్క్ ద్వారా ఈ లీకులు కొనసాగుతూనే ఉన్నాయి. ఇది సినిమా వసూళ్లపై కొంత ప్రభావం చూపే అవకాశం ఉన్నా బాక్సాఫీస్ వద్ద రణవీర్ సింగ్ మేనియా మాత్రం తగ్గడం లేదు.

Ho no:LIG-32,, Ph No:- 9247842354, 9059207979,near water tank, Bharat Nagar colony, moosapet, Hyderabad, pin code 500018.